Circulated in: Hyderabad, Siddipet, Sircilla, Khammam, Karimnagar, Nizamabad, Jangaon, Warangal, Mahaboobnagar, Kurnool, Vijayawada, Rajahmundry, Vizag

# కేసీఆర్ అవినీతిపై విచారణ

- దోషులను జైలుకు పంపిస్తాం
- కేసీఆర్‌ది అత్యంత అవినీతి ప్రభుత్వం
- మియాపూర్ భూముల్లో వేల కోట్ల దోపిడీ
- ఔటర్ రింగ్ రోడ్, కాళేశ్వరంలోనూ..
- బీఆర్ఎస్, కాంగ్రెస్ వల్ల ఉపయోగం లేదు
- టికెట్లలా పదవులు కూడా అమ్ముకుంటారు
- తొలిసారి బీసీ సీఎంను చూడబోతున్నారు
- ముస్లింల 4 శాతం రిజర్వేషన్లు తొలగిస్తాం
- రెండున్నర లక్షల ఉద్యోగాలను భర్తీ చేస్తాం
- అర్మూర్, గ్రేటర్ హైదరాబాద్ ప్రచారంలో కేంద్ర హెూం మంత్రి అమిత్ షా
- ఈ 4 రోజులూ ఉధృతంగా ప్రచారం
- పార్టీ ముఖ్య నేతలకు అమిత్ షా సూచన



యదార్థవాది, నిజామాబాద్/రాజేంద్రనగర్/హైదరాబాద్, 24 నవంబరు : సీఎం కేసీఆర్ అవినీతిపై విచారణ చేయిస్తామని కేంద్ర హెూం మంత్రి

మిగతా 3లో

# మతి ఉండి కట్టిండా? మందేసి కట్టిండా?




- కాళేశ్వరంపై పీసీసీ చీఫ్ రేవంత్‌రెడ్డి వ్యాఖ్యలు
- ఇసుక జారి ప్రాజెక్టు కుంగింది అనడమేంటి?
- లక్షన్నర కోట్లతో ఇసుక మీద బ్యారేజీ కడ్తరా?
- కేసీఆర్ ఇంటి నిండా ఉద్యోగాలు.. యువత ఒంటి నిండా గాయాలు
- కోచింగ్ తీసుకుంటూ 20 ఏళ్ల వాళ్లు 30 ఏళ్లకు ఎదిగారు.. అయినా ఉద్యోగం రాలేదు
- పార్టీ ఫిరాయించిన 12 మందిని పాతిపెట్టాలి
- వారిని ఈసారి అసెంబ్లీ గేటు తాకనివ్వొద్దు
- నకిరేకల్, సైదాపురం, తిరుమలగిరి కాంగ్రెస్ ప్రచార సభల్లో టీపీసీసీ చీఫ్ రేవంత్‌రెడ్డి
- బీజేపీ, బీఆర్ఎస్ కుమ్మక్కై ఈడీ దాడులు
- కాంగ్రెస్ నేతలపై కావాలని చేయిస్తున్నారు
- ప్రజలకు రేవంత్‌రెడ్డి బహిరంగ లేఖ
- కాంగ్రెస్‌లో చేరిన బీఆర్ఎస్ ఎమ్మెల్యే అబ్రహాం

యదార్థవాది,నల్లగొండ, యాదాద్రి, తిరుమలగిరి, 24 నవంబరు : 'ఇసుక జారి కాళేశ్వరం ప్రాజెక్టు కుంగింది అని అంటున్నడు. రూ.లక్షన్నర కోట్లు పెట్టి ఇసుక మీద బ్యారేజీ కడతారా? సీఎం మతి ఉండి కట్టిండా? మందేసి కట్టిండా?' అని తెలంగాణ కాంగ్రెస్ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి ప్రశ్నించారు. కేసీఆర్ ఇంటి నిండా ఉద్యోగాలు ఉంటే.. యువత ఒంటి నిండా గాయాలే మిగిలాయని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో రెండు లక్షల ప్రభుత్వ ఉద్యోగాలు ఖాళీగా ఉంటే 10 ఏళ్లుగా వాటిని భర్తీ చేయలేదని, ఉద్యోగాలపై ఆశతో హైదరాబాద్ అశోక్‌నగర్‌లో కోచింగ్ తీసుకుంటూ 20 ఏళ్ల వయసున్న వాళ్లు 30 ఏళ్లకు ఎదిగారు కానీ

మిగతా 4లో

# సింగరేణిని సమైక్య చేతుల్లో పెట్టారు

☞ రామగుండం నియోజకవర్గం బీఆర్ఎస్ ప్రజా ఆశీర్వాద సభలోసీఎం కెసిఆర్



**యదార్థవాది, రామగుండం, 24 నవంబరు :** కాంగ్రెస్‌కు చేతగాక సింగరేణిని సమైక్య చేతల చేతుల్లో పెట్టారని సీఎం కేసీఆర్ విమర్శించారు. పెద్దపల్లి జిల్లా రామగుండం నియోజకవర్గంలో జరిగిన బీఆర్ఎస్ ప్రజా ఆశీర్వాద సభలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 'సింగరేణి 134 ఏళ్ల కింద పుట్టిన మన సొంత కంపెనీ. నిజాం రాజు కాలంలో పుట్టిన కంపెనీ. మన సొంత ఆస్తి. ఈ కాంగ్రెస్ దద్దమ్మ నాయకులకు చేతగాక సమైక్య నాయకుల చేతిలో పెడితే కేంద్రం దగ్గర అప్పులు తెచ్చారు. రూ.600కోట్ల మారటోరియం సింగరేణి మీద ఉండేది. ఆ అప్పులు కట్టుడు చేతగాక మా వల్లకాదని చేతులెత్తేసి కేంద్రానికి 49శాతం వాటా పుట్టించారు. మన సింగరేణి వందశాతం మనకే ఉంటుండే. అలా లేకుండా చేసిందే కాంగ్రెస్' అంటూ విమర్శించారు. 'తెలంగాణను ఆంధ్రాలో కలిపిందే కాంగ్రెస్. గోదావరి ఒరుసుకుంటు పారే మంచిర్యాల, కరీంనగర్ జిల్లాల్లో మంచినీళ్ల గోస, కరెంటు గోస. చేనేత కార్మికుల చనిపోవుడు. రైతులు ఆత్మహత్యలు చేసుకునుడు. కరెంటు ఇస్తే తెల్లందాక ఇంత, పొద్దందాక ఇంత. ఆడ పాములు కరిచి చనిపోవుడు. విపరీతమైన బాధలు పడ్డాం. సింగరేణిలో డిపెండెంట్ ఉద్యోగాలు ఉండే. వాటిని ఊడగొట్టింది కాంగ్రెస్సే కదా? గవర్నమెంట్ కాంగ్రెస్సే. ఒప్పందాలపై సంతకాలు పెట్టి ఉన్న హక్కులను పోగొట్టారు. తెలంగాణ వచ్చిన తర్వాత దాన్ని పునరుద్ధరించుకున్నాం. అంతేకాకుండా 15వేల మందికి ఉద్యోగాలు ఇచ్చుకున్నాం. మీ కండ్ల ముందు జరిగిన చరిత్ర. అనేక కారణాలు ఉన్నయ్. కాంగ్రెస్ వాళ్లు ఉన్నప్పుడు ఇవ్వలేదు. మేం ఇస్తుంటే ఓరుస్త లేరు' అంటూ విమర్శించారు.

**కులం, మతం లేకుండా కలుపుకుపోతున్నాం..**

'ఎన్నో ఏండ్ల నుంచి పరిష్కారం కానీ సమస్యలు పరిష్కారం అవుతున్నాయి. అన్ని వర్గాలను, కులం మతం అనే తేడా లేకుండా కలుపుకొని ముందుకు

మిగతా 3లో

# ఐపీఎల్-17 ఎప్పటి నుంచి ప్రారంభం అంటే..?




**యదార్థవాది, న్యూఢిల్లీ, 24 నవంబర్ :** వన్డే ప్రపంచకప్ ముగియడంతో ఇప్పుడు క్రికెట్ అభిమానులు, బెట్టింగ్ రాయుళ్ల దృష్టి ఐపీఎల్ మీద పడింది. డిసెంబర్ 19 నుంచి ఐపీఎల్ మినీ వేలం జరగనున్న నేపథ్యంలో వచ్చే ఏడాది ఐపీఎల్ ఎప్పుడు ప్రారంభం అవుతుందన్న అంశంపై క్రికెట్ ఫ్యాన్స్

మిగతా 5లో

# జగన్, సీబీఐకి సుప్రీంకోర్టు నోటీసులు

ఏపీ సీఎం బెయిల్ రద్దు పిటిషన్‌పై ధర్మాసనం విచారణ



**యదార్థవాది, హైదరాబాద్, 24 నవంబరు :** ఏపీ సీఎం జగన్‌మోహన్‌రెడ్డి బెయిల్‌ను రద్దుచేయాలని ఎంపీ రఘు రామకృష్ణ రాజు వేసిన

మిగతా 5లో

# బాబు బెయిల్ పిటిషన్‌పై విచారణ 29కి వాయిదా



యదార్థవాది, హైదరాబాద్, 24 నవంబరు : అమరావతి ఇన్నర్ రింగ్‌రోడ్ (ఐఆర్ఆర్) కేసులో టీడీపీ అధినేత చంద్రబాబు ముందస్తు బెయిల్ పిటిషన్‌పై శుక్రవారం విచారణ జరిగింది. సీఐడీ తరపు లాయర్ల అభ్యర్థన తో రాష్ట్ర హైకోర్టు విచారణను ఈ నెల 29కి వాయిదా వేసింది. కేసులో తదుపరి ఉత్తర్వులు ఇచ్చే వరకు చంద్రబాబుపై తొందరపాటు చర్యలు తీసుకోవద్దని హైకోర్టు ఆదేశించింది. మరోవైపు ఉచిత ఇసుక కేసులో చంద్రబాబు దాఖలు చేసిన ముందస్తు బెయిల్ పిటిషన్‌పై విచారణను కూడా ఈ నెల 30కి కోర్టు

మిగతా 2లో

# కేసీఆర్ హామీలు ఒక్కటి కూడా అమలు కాలేదు

కేంద్ర మంత్రి రాజ్ నాథ్ సింగ్




**యదార్థవాది, కీసర, 24 నవంబరు :** మేడ్చల్ జిల్లా కీసర మండలం రాంపల్లిలో తెలంగాణ రాష్ట్ర ఎన్నికల్లో బాగంగా బీజేపీ పార్టీ తలపెట్టిన సకల జనుల విజయ సంకల్ప సభకు ముఖ్య అతిథిగా కేంద్ర ప్రభుత్వ రక్షణశాఖ మంత్రి రాజ్ నాథ్ సింగ్హాజరయ్యారు. ఆయనతో పాటు మేడ్చల్ నియోజకవర్గ బీజేపీ అభ్యర్థి ఏనుగు సుదర్శన్ రెడ్డి, మేడ్చల్ జిల్లా నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున ప్రజలు, మహిళలు హాజరయ్యారు. ఈసందర్భంగా ఏనుగు సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ మేడ్చల్ నియోజకవర్గంలో సైలెంట్ ఓటింగ్ జరుగుతుందని, తాను చేసిన సేవలు తనను అత్యధిక మెజారిటీతో గెలిపిపిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ కాంగ్రెస్ పార్టీలు ఒక్కటేనన్నారు. మంత్రి మల్లారెడ్డి కబ్జాలకు అంతేలేదని ఆగ్రహం

మిగతా 6లో

# ప్రజా క్షేత్రంలోకి మళ్లీ లోకేశ్, భువనేశ్వరి

- ఆపిన చోటనుంచే యువగళం
- కార్తీక సోమవారం 10.17కు ముహూర్తం
- డిసెంబరు మొదటి వారం నుంచి చంద్రబాబు సతీమణి యాత్రలు
- కేసుల్లో స్పష్టత వచ్చాకే బాబు పర్యటనలు



**యదార్థవాది, అమరావతి, 24 నవంబరు :** తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి లోకేశ్, చంద్రబాబు సతీమణి భువనేశ్వరి కొద్దిరోజుల్లో ప్రజాక్షేత్రంలో అడుగు పెట్టబోతున్నారు. వీరి పర్యటనలకు సంబంధించి రూట్ మ్యాప్ తయారుచేసే పనిలో ఆ పార్టీ యంత్రాంగం నిమగ్నమైంది. తన యువ గళం పాదయాత్రను 27నుంచి పునఃప్రారంభించాలని లోకేశ్ నిర్ణయించిన విషయం తెలిసిందే. సెప్టెంబరు 9న కోనసీమ జిల్లా రాజోలు మండలంలో ఆయన తన పాదయాత్రను ఆపారు. ఆపినచోట నుంచే ఆయన ప్రారంభిస్తున్నారు. కార్తీక సోమవారం ఉదయం 10:17గంటలు మంచి ముహూర్తమని నిర్ణయించారు. ఆ ముహూర్తానికి ఆయన పాద యాత్ర ప్రారంభవుతుంది. డిసెంబరు నెలాఖరు వరకూ ఇది కొనసాగే అవకాశం ఉంది. ఈ యాత్ర ఎటు నుంచి ఎటు వెళ్లాలన్నదానిపై పార్టీ నాయకత్వం జిల్లాల నేతలతో చర్చిస్తోంది. ఒకటి రెండు రోజుల్లో యాత్ర మార్గం మొత్తం ఖరారయ్యే అవకాశం

మిగతా 2లో



**యదార్థవాది, భద్రాద్రి కొత్తగూడెం క్రైమ్ - 24, నవంబర్ :** దేశ రాజ్యాంగం ప్రమాదంలో ఉందని ముస్లిం మహిళలు కూడా చైతన్య వంతులై పరిరక్షణా ఉద్యమాల్లో భాగస్వాములు కావాలని సిపిఐ జాతీయ కౌన్సిలర్ సభ్యురాలు, మహిళా జాతీయ నేత అక్కినేని వనజ, మహిళా సంగం రాష్ట్ర నాయకురాలు కె. సుజాత పిలుపు నిచ్చారు. కొత్తగూడెం సిపిఐ అభ్యర్థి కూనంనేని సాంబశివరావు విజయాన్ని కోరుతూ ఇక్కడికి వారు హాజరైయ్యారు. కొత్తగూడెం లోని జమాతే ఇస్లామిహింద్ సంస్థ కార్యాలంలో శుక్రవారం వారం స్థానిక మహిళా సంఘం బాధ్యురాలు షహనాజ్ ఆధ్వర్యంలో ముస్లిం మహిళల సమావేశం జరిగింది. ఇందులో ముఖ్య అతిథులుగా వనజ, సుజాత లు పాల్గొని మాట్లాడారు. దేశంలో బీజేపీ, ఆర్ ఎస్ ఎస్ ఎంత ప్రమాదకరమైనవో, ఆ నాయకులు ఎలాంటి దుశ్చర్యలకు పాల్పడుతున్నారో వివరించారు. ముస్లిం ల రాజ్యాంగ హక్కులు లాగేసి దేశంలో రెండవ శ్రేణి పౌరులుగా ఉంచేందుకు బీజేపీ ప్రభుత్వం కుట్రలు ఎలా పన్నుతుందో చెప్పారు. బీజేపీ ప్రభుత్వం రావడంతోనే ముస్లిం లను టార్గెట్ చేస్తూ దేశ వ్యాప్తంగా సామూహిక దాడులకు పాల్పడిన హత్యోదంతాలు వారు వివరించారు. ఎన్ఆర్ సీ, సి ఐ ఐ, చట్టాన్ని అక్రమ పద్ధతుల్లో రూపొందించి పార్లమెంట్ లో ఉన్న బీజేపీ సంఖ్య బలంతో ప్రవేశ పెట్టాలని చేసిన ప్రయత్నాలను సిపిఐ పార్టీగా, మహిళా సంఘం నేతలుగా తాము వ్యతిరేకించమన్నారు. రాబోయే తరాలకోసం ముస్లిం మహిళలు కూడా ఇలాంటి సమస్యలపై ఉద్యమించాలని కోరారు. రాష్ట్రంలో బిఆర్ ఎస్ ప్రభుత్వాన్ని ఓడించాల్సిన అవసరం ఉందన్నారు. మోడీ, ముఖ్యమంత్రి కేసీఆర్ భావజాలం ఒక్కటే అన్నారు. రాష్ట్రంలో ముస్లిం ఓట్ల ద్వారా గత రెండు ఎన్నికల్లో లబ్ది పొందిన కేసీఆర్ అధికారంలోకి వచ్చాక కనీసం పట్టించుకోలేదన్నారు. అందుకే ఈ సారి ఎన్నికల్లో బిఆర్ ఎస్ ను ఓడించేందుకు రాష్ట్రంలోని అన్ని ముస్లిం సంస్థలు ఏకమవడం శుభపరిణామ మన్నారు. కొత్తగూడెం లో కాంగ్రెస్, సిపిఎం, టిజెఎస్, దళిత సంఘాలు బలపరుస్తున్న సిపిఐ అభ్యర్థి కూనంనేని ని గెలిపించు కోవాలని కోరారు. ఈ సమావేశంలో పట్టణ ముస్లిం మహిళలు పాల్గొన్నారు.

## అభివృద్ధి నా ఆశయం

- సంక్షేమమే నా సంకల్పం
- బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ చెన్నమనేని వికాస్

**యదార్థవాది, వేములవాడ, 24 నవంబర్ :** వేములవాడ నియోజకవర్గంలోని వేములవాడ పట్టణంలో విలీన గ్రామాలైన నాంపల్లి,అంజని నగర్ భగవంత రావు నగర్ తిప్పాపూర్ కోనయ్య పల్లి గ్రామాలలో బిజెపి ఎన్నికల ప్రచారం నిర్వహించిన బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ చెన్నమనేని వికాస్ ఈ సందర్భంగా వికాస్ రావు మాట్లాడుతూ అభివృద్ధి నా ఆశయం సంక్షేమమే నా సంకల్పం భారతీయ జనతా పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత గత ప్రభుత్వాలు చేసిన మిగిలిన కోట్ల అప్పులు తీర్చామని నరేంద్ర మోడీ తెలియజేశారు అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు అన్ని కుంభకోణాలు అవినీతి పాలన నడిచేదని నరేంద్ర మోడీ పాలన వచ్చాక పూర్తి పారదర్శకతతో ఒక్క అవినీతి కూడా లేకుండా ఈ దేశం పరిపాలించబడుతుందని అన్నారు. తెరాస పాలనలో విద్యార్థుల బతుకులు ఆగమయాయని బంగారు తెలంగాణ కాదు కదా తెలంగాణ అయిందని ఆయన అన్నారు. భారతీయ జనతా పార్టీ తెలం గాణలో అధికారంలోకి రాకముందే రెండవ ఫెజు ఎంఎంటీఎస్ రైల్వే వ్యవస్థలను బాగుపరచడానికి నిధులు సమకూర్చిందని .రామగుండం లో ఎరువుల ఫ్యాక్టరీ ఓపెన్ చేసి యువతకు ఉపాధి అవకాశాలు కల్పించిన దిశగా అడుగులు వేసిందని.ములుగులో గిరిజన యూనివర్సిటీ ప్రకటించి గిరిజన బిడ్డల విద్యకు సహకరించిందని పసుపు బోర్డు తీసుకువచ్చి పసుపు రైతుల కళ్ళలో ఆనందం నింపిందని ఆయన అన్నారు తెలంగాణలో బిజెపి అధికారం లేకపోతేనే ఇన్ని మంచి పనులు చేస్తే ఒకసారి తెలంగాణలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వస్తే ఇంకెంత అభివృద్ధి జరుగుతుంది అన్నది ప్రజలు ఆలోచన చేయాలని అన్నారు.

## ప్రజా క్షేత్రంలోకి మళ్లీ లోకేశ్, భువనేశ్వరి

(మొదటి పేజీ తరువాయి భాగం)

ఉంది. లోకేశ్ తల్లి భువనేశ్వరి డిసెంబరు మొదటివారం నుంచి తన పర్యటనలు ప్రారంభించనున్నారు. చంద్రబాబు అరెస్టు సమయంలో మనస్థాపానికి గురై మరణించిన వారి కుటుంబాలను పరామర్శించడానికి నిజం గెలవాలి అన్న పేరుతో ఆమె ఒక యాత్రను చేపట్టిన విషయం తెలిసిందే. ఈ యాత్ర చేపట్టిన కొద్ది రోజులకే జైలు నుంచి చంద్రబాబు విడుదల కావడంతో దానిని ఆపుచేశారు. ఆమె పర్యటనలపై కూడా రూట్ మ్యాప్ ఖరారు అవుతోంది. వారానికి మూడు రోజులపాటు ఆమె పర్యటనలు ఉండేలా కార్యక్రమం తయారవుతోంది. లోకేశ్ గోదావరి జిల్లాల్లో పర్యటిస్తున్నందువల్ల ఆ రాయలసీమ, ఇతర కోస్తాజిల్లాల్లో ముందుగా ఆమె పర్యటనలు ఉండేలా చూడాలని నిర్ణయించారు.

### కొంత విరామం తర్వాత చంద్రబాబు

చంద్రబాబు మరికొంత విరామం తీసుకొని ప్రజల్లోకి రావాలని యోచిస్తున్నారు. బెయిల్ ఆంక్షలు ఆయనకు ఈ నెల 28 వరకూ వర్తిస్తున్నాయి. ఆ తర్వాత రాజకీయ కార్యకలాపాలను ప్రారంభించే వీలును న్యాయస్థానాలు కల్పించాయి. తనపై నమోదైన కేసులను కొట్టివేయాలని ఆయన దాఖలు చేసిన పిటిషన్‌పై సుప్రీంకోర్టులో తీర్పు రావాల్సి ఉంది. ఇవన్నీ వారం పది రోజుల్లో ఒక కొలిక్కి రావచ్చునని టీడీపీ వర్గాలు భావిస్తున్నాయి. ఈలోపు ఆయన పార్టీ అంతర్గత కసరత్తుపై దృష్టి కేంద్రీకరించి పనిచేస్తున్నారు. నియోజకవర్గాల్లో రాజకీయ పరిస్థితిని అంచనావేసి గట్టి అభ్యర్థులను గుర్తించడం, వారి బలాబలాలపై సమాచారం సేకరించడం, పోటీదారులు ఉంటే పిలిపించి మాట్లాడటం, ఈ ఆరు నెలలపాటు వివిధ కోణాల్లో పనిచేయగలిగిన వారిని గుర్తించి వారికి బాధ్యతలు అప్పగించడం వంటి పనుల్లో ఆయన నిమగ్నమయ్యారని ఆ పార్టీ వర్గాలు తెలిపాయి.

ప్రియాంక తెలిపారు. శుక్రవారం లక్ష్మీదేవిపల్లి మండలంలోని శ్రీ రామచంద్ర ప్రభుత్వ కళాశాలలో కొత్తగూడెం నియోజకవర్గ ఈవియం కమిషనింగ్ ప్రక్రియను ఆమె తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సిబ్బంది కమిషనింగ్ ప్రక్రియలో చేయాల్సినవి చేయకూడని పనులపై పూర్తి అవగాహన కలిగి ఉండాలన్నారు. ర్యాండమైజేషన్ ప్రక్రియ ద్వారా పోలింగ్ కేంద్రాలకు ఈవియంలు కేటాయింపు జరిగిందని చెప్పారు. కొత్తగూడెం నియోజకవర్గంలో 253 పోలింగ్ కేంద్రాలున్నాయని తెలిపారు. 125 శాతంతో 632 బ్యాలెట్, 316 కంట్రోల్ యూనిట్లు తోపాటు 140 శాతంలో 354 వివిపాట్లు కేటాయించినట్లు చెప్పారు. ఈవియంలు కమిషనింగ్ ప్రక్రియ పూర్తయిన తదుపరి సీల్స్ వేసే ప్రక్రియలో కూడా చాలా జాగ్రత్తలు పాటించాలని అధికారులకు సూచించారు. ఈవియంలలో సీరియల్ నంబర్లు, అభ్యర్థుల పేర్లు, కేటాయించిన గర్తులు సిసి కెమేరాలలో నిక్షిప్తం చేసినట్లు వివరించారు. కమిషనింగ్ ప్రక్రియపై ఎలాంటి విమర్శలు లేవనెత్తకుండా రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో నిర్వహించినట్లు కలెక్టర్ చెప్పారు. వీటి తరలింపు ఈ నెల 29వ తేదీన నిర్వహించనున్నట్లు, పోలింగ్ మెటీరియల్ రిసెప్షన్ కేంద్రం వద్ద పటిష్టమైన ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో రిటర్నింగ్ అధికారి శిరీష, తహసిల్దార్లు పుల్లయ్య, నాగరాజు, బిఎస్పి నుండి లింగేష్, బిఆర్ఎస్ నుండి లక్ష్మణావు, ఆల్ ఇండియా



ఫార్వార్డ్ బ్లాక్ నుండి సిహెచ్ వెంకటరావు, గోద్వానా దండకారణ్య పార్టీ నుండి సనపా కోటేశ్వరావు, స్వతంత్ర్య అభ్యర్థి అవుటపల్లి భాస్కరావు తరపున ఈ భాస్కర్, ఎన్నికల్లో పోటీ చేయు స్వతంత్ర అభ్యర్థులు ఆజం షేక్, ఇమంది ఉదయ్కుమార్, కటుకోజ్వల నాగేశ్వరావు, కొయ్యల సరిత, గుమలాపురం సత్యనారాయణ, శ్రావణబోయిన నర్సయ్య, బర్ల వెంకటరావు, కల్తి లెనిన్, కొమరం బుచ్చయ్య, చెన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

# వినూత్న ప్రచారానికి శ్రీకారం చుట్టిన నాయి బ్రాహ్మణులు

**యదార్థవాది, సంగారెడ్డి 24 నవంబర్:** నాయి బ్రాహ్మణ సేవా సంఘం సభ్యులు బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి చింతా ప్రభాకర్ కు మద్దతుగా వినూత్న ప్రచారం నిర్వహించారు. సెల్లో షాపులలో కటింగ్, షేవింగ్ చేస్తూ కారు గుర్తుకు ఓటు వేసి చింతా ప్రభాకర్ ను గెలిపియాలని షాప్ టు షాప్ ప్రచారం నిర్వహించారు. శుక్రవారం నాయి బ్రాహ్మణ సేవా సంఘం పట్టణ అధ్యక్షులు లక్దారం మాణిక్ ప్రభు ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి చింతా ప్రభాకర్ కు మద్దతుగా రెండు, మూడు రోజుల నుండి బీఆర్ఎస్ పార్టీ బిసి ఎమ్మెల్యే అభ్యర్థి చింతా ప్రభాకర్ కు మా మద్దతుగా గెలుపు కోసం ప్రచారం కొనసాగుతుంది. ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షులు లక్దారం మాణిక్ ప్రభు మాట్లాడుతూ మా నాయి బ్రాహ్మణులను మేలుకొలుపుతో ఉదయం షాప్ టు షాప్ తిరిగి, అలాగే సాయంత్రం మా కులస్తుల కుటుంబాలకు ఇంటిటికి తిరిగి అవగాహన కల్పిస్తూ బ్యాలెట్ లో రెండవ గుర్తు అయిన కారు గుర్తుపై ఓటు వేసి చింతా ప్రభాకర్ ను భారీ మెజారిటీతో గెలిపియాలని పిలుపునిచ్చారు. మా మద్దతు చింతా ప్రభాకర్ కు ఎల్లవేళలా ఉండాలని అసెంబ్లీలో మా గొంతుక వినిపించాలని, నాయి బ్రాహ్మణులను అభివృద్ధి పథంలో నడిపించాలని కోరారు. ఆయన మా తరుపున కొట్లాడి, మేలు చేయాలని దృఢసంకల్పం ఉన్నారని, మా నాయి బ్రాహ్మణులకు రాజకీయ పరంగా ఇప్పటి వరకు కౌన్సిలర్లు వార్డు మెంబర్లు, సర్పంచ్లు ఇతర నామినేటెడ్ పోస్టులు రావాలంటే చింతా ప్రభాకర్ ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. నాయి బ్రాహ్మణులకు జిల్లా కేంద్రంలో



కమిటీ హాల్ కు స్థలం కేటాయిస్తూ నిధులు రావాలంటే మా నాయిలందరినీ అవగాహన కల్పిస్తూ ఇంటింటికి తిరుగుతున్నామని కారు గుర్తుకు ఓటు వేసి చింతా ప్రభాకర్ ను గెలిపించాలని అన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు బిసి బంధు డబల్ బెడ్ రూమ్ గృహలక్ష్మి ఇళ్ల స్థలాలు అర్హులైన నాయిలకు అందే విధంగా చింతా ప్రభాకర్ కృషి చేస్తున్నారని తెలిపారు. సంగారెడ్డి నియోజకవర్గంలో నాయి బ్రాహ్మణలను కాంగ్రెస్ ఎమ్మెల్యే జగ్గారెడ్డి కనీసం గుర్తించిన దాఖలలో లేవన్నారు. చింతా ప్రభాకర్ గెలిచిన తర్వాత మా వంతు సహకారంతో మా నాయి బ్రాహ్మణుల సమస్యలు వెంటనే పరిష్కారం అవుతాయని ఆ నమ్మకంతో మేము చింతా ప్రభాకర్ ను భారీ మెజార్టీతో గెలిపిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మామిళ్ళ నాగభూషణం నాయి వీరన్న నాయి అంజన్న నాయి మురారి నాయి గోపాల్ నాయి చరణ్ నాయి సత్తయ్య నాయి శ్రీశైలం నాయి రాము నాయి చెర్యాల ఆంజనేయులు నాయి చీమలదరి శేఖర్ నాయి తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ పార్టీని ఓడిస్తే బీజేపీని కూడా ఓడించినట్లే

- దేశ సంపదను మోడీ, రాష్ట్రంలో కేసీఆర్ దోచుకుంటున్నారు....
- దేశ పునాది సెక్యులర్, లౌకిక స్వరూపాన్ని రక్షించు కోవాలి.
- వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో మళ్ళీ బీజేపీ వస్తే రాజ్యాంగానికి ప్రమాదమే...
- కొత్తగూడెం ఎన్నికల రోడ్ షో లో సిపిఐ జాతీయ కార్యదర్శి డి. రాజా.

**యదార్థవాది, కొత్తగూడెం టౌన్ - 24, నవంబర్ :** తెలంగాణ లో కేసీఆర్ పార్టీ బిఆర్ఎస్‌ను ఓడిస్తే కేంద్రంలోని బీజేపీ పార్టీని ఓడించి నట్లే నని సిపిఐ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి డి. రాజా అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో మళ్ళీ బిఆర్ ఎస్ అధికారంలోకి వస్తే దేశానికి ప్రమాద కరంగా మారిన బీజేపీ కి మద్దత్తు ఇచ్చినట్లే అవుతుందన్నారు. అందుకే తెలంగాణ ప్రజలు చాలా స్పృహతో వ్యవహరించి ఓట్లయ్యాల్సి ఎన్నికలివి.. ఈ ఎన్నికలు కేవలం కేసీఆర్ ను ఓడించమే అనుకుకుండా బీజేపీ కి కూడా బుద్ధి చేప్పే ఎన్నికలుగా భావించాలన్నారు. ఈ ఎన్నికలు దేశ భవిష్యత్తు, సమగ్రతను నిర్ణయించేవి అంటూ సిపిఐ పార్టీ జాతీయ కార్యదర్శి డి. రాజా అన్నారు.. అసెంబ్లీ ఎన్నికల ప్రచారం లో భాగంగా మిత్ర పక్షాలు బలపరుస్తున్న సిపిఐ కొత్తగూడెం అభ్యర్థి కూనంనేని సాంబశివరావు విజయాన్ని కోరుతూ శుక్రవారం స్థానిక రైల్వే స్టేషన్ వద్ద సభ జరిగింది. ఇందులో ముఖ్య అతిథిగా రాజా పాల్గొని ప్రశంగించారు. దేశ, రాష్ట్ర రాజకీయ పరిస్తుతులపై మాట్లాడారు. ముఖ్యంగా ఈ ఎన్నికల్లో యువతరం చైతన్య వంతులై రాజకీయాలపై దృష్టి పెట్టాలని రాజా కోరారు. కొత్తగూడెంలో కూనంనేని గెలిస్తే ఇక్కడ కాంగ్రెస్ పార్టీ కూడా గెలిచినట్లు భావించాలని సభకు హాజరైన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలను అభ్యర్థించారు. ఏ రాజకీయ పార్టీలపై, నాయకుల పై తమకు వ్యక్తిగత కక్షలు లేవన్నారు. వారి రాజకీయ విధానాలు, ప్రజా కంటకులు గా మారినప్పుడు, సంపద దోపిడీ చేస్తున్నపుడు మాత్రమే కమ్యూనిస్టులుగా తాము వ్యతిరేకిస్తామని రాజా స్పష్టం చేశారు. ఈ ఎన్నికల్లో బిఆర్ ఎస్ ను ఓడించడం ద్వారానే తెలంగాణ ఆస్తిత్వం, సంపద ప్రజలకు చెందుతుందాన్నారు. రాష్ట్ర సంపదను కేసీఆర్ కుటుంబం చాలా తెలివిగా అభివృద్ధి పథకాలు, పెద్ద ప్రాజెక్టుల పేరుతో వేలకోట్లు దోచుకున్నారని వివరించారు. అందుకే ఈ దఫా ఎన్నికల్లో బిఆర్ ఎస్ పార్టీ అభ్యర్థులను ఎట్టిపరిస్థితి లోను ఓడించాల్సిన అనివార్య పరిస్థితులు వున్నాయని ప్రజల కరతాళ ధ్వనుల మధ్య పిలుపు నిచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చెప్పటలసిన అవసరం ఇపుడు తెలంగాణ ప్రజానికానికి ఉందన్నారు. కాంగ్రెస్ ప్రకటించిన 6 గ్యారంటీ పథకాలు అమలాయ్యేల తాము కూడా కృషి చేస్తామన్నారు. ఆ పథకాలు తెలంగాణలో అన్నివిధాలా వెనుకబడిన వర్గాలకు, మధ్యతరగతి ప్రజలకు ఎంతో మేలు చేస్తాయన్నారు.దేశంలో బీజేపీ



ని ఓడించక తప్పదు. ఈ పదేళ్ల కాలంలో బీజేపీ ప్రభుత్వం దేశాన్ని అన్ని రంగాల్లో ఒక వ్యూహం ప్రకారమె పతనం చేసిందని రాజా ఆరోపించారు. దేశ సంపదను పథకం ప్రకారమే గుజరాతి వ్యాపారులకు ఈ పదేళ్లలో ప్రధాని మోడీ దోచిపెట్టాడని వివరించారు. దేశంలో 60 ఏళ్లలో కానీ అప్పులను మోడీ ప్రధాని అయ్యాక 60 లక్షల కోట్లు పై బడి అప్పులు తెచ్చి దేశాన్ని, ప్రజలపై ఘోర మైన భారాన్ని మోపాడన్నారు. అభివృద్ధి ముసుగులో పెద్ద ప్రాజెక్టు లు చేపట్టిన మోడీ తమ సన్నిహిత కార్పొరేట్ శక్తులకు కాంట్రాక్ట్ ల రూపంలో పనులు అప్పగించాడని వివరించారు. ఆ ఆర్థిక లబ్ది పొందిన బడా బాబులు పరోక్షంగా బీజేపీ కి హవాలా ద్వారా డబ్బులు అందిస్తున్నారని ఆరోపించారు. ఆ అక్రమ ధనం ద్వారానే రాష్ట్ర ప్రభుత్వాలను బీజేపీ కూల్చేస్తు ఎమ్మెల్యేలను సంతలో పశువులు కొన్నట్లు కొన్ని అక్రమంగా బీజేపీ మిత్ర ప్రభుత్వలను ఏర్పాటు చేస్తున్నట్లు ఉదంతాలు వెల్లడించారు. దేశాన్ని ఆర్ఎస్ఎస్ భావజాలంతో మోడీ పలిస్తున్నాడని అందుకే అదృశ్య శక్తులు దేశాన్ని కబ్జా చేస్తున్నట్లు ఆరోపించారు. దేశానికి ఆత్మ లాంటి ప్రజాస్వామ్యం, లౌకిక, సెక్యులర్ విధానాలను అణగ దొక్కుతూ మోడీని ముందు పెట్టి అదృశ్య శక్తులు శాశిస్తున్నాయని వివరించారు. ఇపుడు జరుగుతున్న ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ ఘోరంగా ఓడిపోతున్నట్లు చెప్పారు. ఈ ఎన్నికలు దేశానికి నిర్దేశకత్వం లాంటి వన్నారు. ఇండియా అలయన్స్ గా ఏర్పడిన దేశ స్యక్యులర్ రాజకీయ పార్టీలు రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ ని, వారిమిత్రపక్షాలను ఓడించ బోతున్నట్లు రాజా ఆశాభావం వ్యక్తం చేసారు.

ప్రజాస్వామ్య వాదులు ఈ విషయాన్నీ దృష్టిలో పెట్టుకుని రాబోయే అసెంబ్లీ ఎన్నికలతోపాటు కొన్ని నెలలలో జరగబోయే పార్లమెంట్ ఎన్నికల్లోను బీజేపీ ని దాని మిత్ర పక్షాలన ఓడించి లౌకిక, సెక్యులర్ ప్రజాస్వామ్య దేశాన్ని కాపాడాలని రాజా కోరారు. ఈ సభలో సిపిఐ జాతీయ నాయకులు నారాయణ, ఏపీ కార్యదర్శి రామకృష్ణ, మహిళా నాయకులు అక్కినేని వనజ, సిపిఐ అభ్యర్థి, రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు, మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి, నాగ సితారాములు, సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్కె. సాబీర్ పాషా తదితరులు పాల్గొన్నారు.



**యదార్థవాది, డోర్నకల్, నవంబర్ 24 :** మండలంలోని గొల్లచర్ల గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు గురువారం రాత్రి కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ రామచంద్రనాయక్ సమక్షంలో కాంగ్రెస్లో చేరారు.వార్డు మెంబర్ శ్రీను, విద్యా కమిటీ చైర్మన్ కిన్నెర వీరన్న,గూడూరు బిక్షం శనివారం తిరిగి బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు నున్న రమణ సమక్షంలో భారాసలో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలను ప్రలోభాలకు గురిచేసి కాంగ్రెసులో చేర్చుకున్నా తిరిగి వారు సొంతగూటికే వస్తున్నారని అన్నారు.కాంగ్రెస్ నమ్మితే చిప్ప చేతికి రావడం ఖాయం అన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ సమ్మిరెడ్డి,కల్లెపు సతీష్ కుమార్,సొసైటీ చేర్మెన్ బిక్షం రెడ్డి, నాగభూషణం, గొర్ల సత్తి రెడ్డి,ఉపసర్పంచ్ సురేష్,మండల యూత్ వైస్ ప్రెసిడెంట్ చిలుముల రఘు,వార్డు మెంబర్ లింగయ్య, బిక్షంరెడ్డి, శ్రీను, సంతోష్, అశోక్, గోపి వెంకన్న, శ్రీను, సోమిరెడ్డి,వెంకన్న,శ్రీనురెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# తనపై అసత్య ఆరోపణలు మానండి...

### కాంగ్రెస్ మిత్ర పక్షాలకు సండ్ర సూచన



**యదార్థవాది, సత్తుపల్లి - 24, నవంబర్ :** తనపై అసత్య ఆరోపణలు మానేసి నిజాలు మాట్లాడాలని కాంగ్రెస్, తెలుగు దేశం, సిపిఐ నాయకులను బిఆర్ ఎస్ అభ్యర్థి ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య కోరారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ రెండు దశాబ్దాల కాలంగా శాసనసభ్యునిగా ఉన్నానని మచ్చలేని రాజకీయ జీవితం గడిపానని వివరించారు. ప్రతిపక్షంలో ఉన్న కాలంలో కూడా నియోజకవర్గ ప్రజల అవసరాలను తెలుసుకొని నిధులు రాబట్టానన్నారు. బిఆర్ఎస్ పార్టీలో చేరిన నాలుగు సంవత్సరాల్లో 1000 కోట్ల నిధులను తీసుకువచ్చి అనేక శాశ్వత అభివృద్ధి పనులు చేపట్టామన్నారు. సంపూర్ణ దళిత బంధును సత్తుపల్లి నియోజకవర్గంకు తీసుకురావడం జరిగిందన్నారు. ఈ పథకంలో లబ్ది దారులను ఎన్నికల కోడ్ కారణంగా అమలు చేయలేకపోయామన్నారు. ఎన్నికల అనంతరం దళిత బంధు, రైతుబంధు,రైతు రుణమాఫీ తిరిగి ప్రారంభిస్తామన్నారు. సింగరేణి బాధితుల సమస్యలను తీర్చటంలో ముందున్నానని అన్నారు. ప్రజలు సమస్యలు ఎదురుకున్నపుడు ప్రత్యర్థి పార్టీ నేత డాక్టర్ మట్టా దయానంద్ ఎక్కడ ఉన్నారని ప్రశ్నించారు. బాల్యం నుంచే వామపక్ష భావజాలంతో పెరిగానని పేదల కష్టసుఖాలు తెలుసన్నారు. ప్రజల అవసరాలను గుర్తించి తెలుసుకొని ఆదుకోవడంలో తాను ఎప్పుడు ముందే ఉన్నానని అన్నారు. కెసిఆర్ ప్రకటించిన పథకాలన్నీ సంపూర్ణంగా అమలు జరుగుతున్నాయన్నారు. దశలవారీగా మహిళలకు పెన్షన్ 5000 వరకు చేరుతుందన్నారు.రాష్ట్ర ప్రభుత్వ ఆర్థిక వనరులను దృష్టిలో ఉంచుకొని సంక్షేమ పథకాలకు నిధులను పెంచడం జరుగుతుందన్నారు.

# బీజేపీ, బీఆర్ఎస్‌లు రెండు కుమ్మక్కు

**యదార్థవాది, హైదరాబాద్, 24, నవంబర్ :** తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ, బీజేపీ కుమ్మక్కు అయ్యాయని.. రెండు పార్టీలు ఒక్కటై.. కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా కుట్రలు చేస్తున్నాయని పీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి ప్రజలకు బహిరంగలేఖ రాశారు. తెలంగాణలో ప్రతిపక్షమే ఉండకూడదు.. ప్రశ్నించే గొంతులే ఉండరాదన్న నియంతృత్వ పోకడలతో బీఆర్ ఎస్, బీజేపీ వ్యవహరిస్తున్నాయని.. ఆ రెండు పార్టీల్లో చేరిన వారు పవిత్రులు.. కాంగ్రెస్ పార్టీలో చేరితే ద్రోహులు ఎలా అవుతారని ప్రశ్నించారు రేవంత్ రెడ్డి. బీజేపీ, బీఆర్ఎస్ పార్టీల మధ్య కుదిరిన కామన్ మినిమమ్మ ప్రోగ్రాంలో భాగంగానే.. కాంగ్రెస్ పార్టీలో చేరిన, కాంగ్రెస్ పార్టీ నేతలపై ఈడీ, ఐటీ దాడులు చేయిస్తున్నారని మండిపడ్డారు. బీఆర్ఎస్ పార్టీ కనుసన్నల్లోనే కేంద్రంలోని మోదీ ప్రభుత్వం పని చేస్తుందని.. ఇద్దరూ అనుకునే కాంగ్రెస్ నేతలపై ఈడీ, ఐటీ దాడులు చేయిస్తున్నారని తెలంగాణ ప్రజల దృష్టికి తీసుకొచ్చారు. కాంగ్రెస్ పార్టీ గెలుపు ఖాయమని తెలిసిన తర్వాతే.. దాడులు పెరిగిన విషయాన్ని ప్రజలు గుర్తించాలని కోరారు. కేసీఆర్, అమిత్ షా రచించిన ప్రణాళికను పియూష్ గోయల్, కేటీఆర్ అమలు చేస్తున్నారని రేవంత్ ఆరోపించారు. ప్రతి రోజూ సూర్యుడు అస్తమించగానే.. వీళ్ల కుట్రలకు రచన జరుగుతుందని తెలిపారు. అర్ధరాత్రులు ఇళ్లపై దాడులు చేయటం ఏంటని నిలదీస్తూనే.. ఈ విషయాలను తెలంగాణ సమాజం తెలుసు కోవాలని విజ్ఞప్తి చేశారు రేవంత్ రెడ్డి. కేసీఆర్ కు వందల కోట్లు ఇచ్చిన వ్యక్తుల జోలికి ఎందుకు వెళ్లటం లేదని.. కాళేశ్వరం ప్రాజెక్టు కుంగిపోయినా ఆ సంస్థలు.. కేసీఆర్ ను ఎందుకు ప్రశ్నించటం లేదని నిలదీశారు రేవంత్ రెడ్డి.కాంగ్రెస్ పార్టీలో చేరిన వివేక్ వెంకటస్వామి, పొంగులేటి, కేఎల్ఆర్, తుమ్మల ఇళ్లు, ఆఫీసులపై ఐటీ, ఈడీ దాడులు చేయటం వెనక కుట్ర ఉందన్నారు రేవంత్ రెడ్డి.

# బాబు బెయిల్ పిటిషన్‌పై విచారణ 29కి వాయిదా

(మొదటి పేజీ తరువాయి భాగం)

వాయిదా వేసింది. ఈ కేసులో తదుపరి ఉత్తర్వులు వచ్చే వరకు చర్యలు తీసుకోవద్దని స్పష్టంచేసింది. లిక్కర్ కేసులో ముందస్తు బెయిల్ పిటిషన్‌పై కూడా వాదనలు పూర్తికాగా.. పిటిషనర్ తరపున మౌకిక వాదనలను రాతపూర్వకంగా కోర్టు ముందు ఉంచాలని పిటిషనర్లకు జడ్జి సూచించారు. ఈ బెయిల్ పిటిషన్‌పై తదుపరి విచారణను సోమవారానికి వాయిదా వేశారు.

రవాణా ద్వారా వైకాపా నాయకులు 50 కోట్ల రూపాయల దోపిడికి పాల్పడ్డారని విమర్శించారు. ఇసుక అక్రమా ర్కుల అరాచకాలకు అడ్డూ, అదుపు లేకుండా పోయిందని ధ్వజమెత్తారు.

## కుత్బుల్లాపూర్ లో బిఆర్ఎస్ కార్యకర్తలుగా మారిన బిఎల్ఓలు

### ఎన్నికల అధికారికి ఫిర్యాదు చేసిన పట్టించుకోవడంలేది

**యదార్థవాది, కుత్బుల్లాపూర్, 24 నవంబర్:** కుత్బుల్లాపూర్ నియోజక వర్గంలో ప్రజలకు అందుబాటులో ఉంటూ పని చేయాల్సిన ఎన్నికల సిబ్బంది, బిఆర్ఎస్ పార్టీ కండువాలు కప్పుకుని వారికి తొత్తులుగా పని చేస్తున్నారని ఆరోపించారు రంగారెడ్డి జిల్లా మాజీ డిసిసి అధ్యక్షుడు కె ఎం ప్రతాప్. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ..కుత్బుల్లాపూర్ నియోజక వర్గంలో బూత్ లెవెల్ అధికారులు ఓటర్ స్లిప్పులు పంపిణీ చేయడానికి వెళ్లి, బి అర్ ఎస్ పార్టీ కండువా వేసుకుని ప్రచారం చేస్తుండగా కాంగ్రెస్ నాయకులు వారిని నిలదేశారు. దీంతో అధికారులు అక్కడి నుండి జారుకోగా...కాంగ్రెస్ పార్టీ నాయకులు వారిపై ఎన్నికల అధికారికి ఆధారాలతో సహా ఫిర్యాదు చేశారు. ఈ విషయంలో అధికారులు పార్టీలతో సంబంధం లేకుండా ప్రధాన ఎన్నికల అధికారి ఆదేశాల మేరకు పని చేయాలని ఆర్డర్లు ఉన్నా ...నియోజకవర్గం లో అవేవీ పాటించకుండా డబ్బులకు ఆశ పడి అధికారులు ప్రజాస్వామ్యాన్ని కూని చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

## మతి ఉండి కట్టిండా? మందేసి కట్టిండా?

(మొదటి పేజీ తరువాయి భాగం)

ఉద్యోగాలు రాలేదన్నారు. ఉద్యోగాలు లేక పెళ్లిళ్లు కూడా చేసుకోలేదని చెప్పారు. శుక్రవారం నల్లగొండ జిల్లా నకిరేకల్‌లో, యాదాద్రి భువనగిరి జిల్లా సైదాపురంలో, సూర్యాపేట జిల్లా తిరుమలగిరిలో నిర్వహించిన కాంగ్రెస్ ఎన్నికల ప్రచార సభల్లో రేవంత్‌రెడ్డి ప్రసంగించారు. ప్రశ్నపత్రాల లీకేజీతో 30 లక్షల మంది నిరుద్యోగుల జీవితాలతో చెలగాటమాడారని, నిరుద్యోగి ప్రవళిక ఆత్మహత్య చేసుకుంటే ఆమెపై, ఆమె కుటుంబంపై నిరాధార ఆరోపణలు చేశారని ఆయన గుర్తు చేశారు. పదేళ్లు ఓపిక పట్టామని ఇక సహించేది లేదని, యువత సంకల్పం తీసుకుంటే ఢిల్లీలో మోదీని, గల్లీలో కేడీని బండకేసి కొట్టగలరని అన్నారు. కేసీఆర్ మనోడు కాదు, పగోడని.. ఈ పగోడిని పొలిమేరలు దాటే వరకు తరిమికొట్టాల న్నారు. పదేళ్లు బీఆర్ఎసకు అధికారం ఇస్తే, నీళ్లు ఆంధ్రా సీఎం జగన్‌రెడ్డి తీసుకుపోతే, నిధులు మేగా కృష్ణారెడ్డి, సీఎం కేసీఆర్ దక్కించుకున్నారని, నియామకాల్లో 30 లక్షల మంది నిరుద్యోగులకు ఉద్యోగాలు దక్కకపోగా సీఎం కేసీఆర్ ఇంటినిండా ఉద్యోగాలు దక్కించుకున్నారని రేవంత్ విమర్శించారు. ఉద్యోగాలు రాక ఎంతోమంది ఆత్మహత్యలు చేసుకున్న పాపం ఊరికే పోదన్నారు. రాష్ట్రం లో ఇందిరమ్మ రాజ్యం రావాలని, ఆ బాధ్యతను స్వయంగా యువత తీసుకోవాలని, ఎక్కడికక్కడ కథానాయకులుగా మారాలని రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు.

### పదేళ్లలో 6 లక్షల కోట్ల అప్పు

ఉమ్మడి నల్లగొండ జిల్లాలో ఫ్లోరైడ్‌ను నివారించటంతోపాటు 3.60 లక్షల ఎకరాలకు సాగునీరు అందించేందుకు శ్రీశైలం సొరంగ మార్గం (ఎస్ఎల్‌బీసీ) ప్రాజెక్టుకు ఉమ్మడి రాష్ట్రంలో శంకుస్థాపన చేసి, నాడే 32 కి.మీ.ల సొరంగం తవ్వకం పూర్తి చేశారని, కేవలం 10 కి.మీ.లు మాత్రమే మిగిలిందని, ఈ 10 ఏళ్ల కాలంలో అది కూడా పూర్తి చేయలేదని చెప్పారు. ఈ ప్రాజెక్టును పూర్తి చేయాలని కోమటిరెడ్డి వెంకటరెడ్డి, జానారెడ్డి, తాను ఎంతో కొట్లాడామని, కాంగ్రెసకు ఎక్కడ పేరొస్తుందోనని సీఎం కేసీఆర్ ఎస్ఎల్‌బీసీని పడావ్ పెట్టారని ఆరోపించారు. 60 ఏళ్లలో 16 మంది సీఎంలు ఉమ్మడి ఏపీని పరిపాలించి రూ.69 వేల కోట్ల అప్పులు చేస్తే పదేళ్లు పాలించిన కేసీఆర్ ఆరు లక్షల కోట్లు అప్పు చేశారన్నారు. కేసీఆర్ ఎన్నడూ పదవులను పూచికపుల్లలా వదిలేయలేదని.. ఎలక్షన్లు, సెలక్షన్లు, కలెక్షన్లే విధానంగా ఎన్నికలను తీసుకొచ్చాడని విమర్శిం చారు. నల్లగొండ జిల్లాలో కాంగ్రెసకు బలమైన నాయకత్వం ఉందని, ఎన్ని అక్రమ కేసులు పెట్టినా పార్టీ శ్రేణులు తట్టుకొని నిలబడ్డాయని, నల్లగొండ జిల్లాలో చీపురు పెట్టి ఊడ్చినట్టుగా అన్ని స్థానాల్లోనూ కాంగ్రెస్సే గెలవాలని కార్యకర్తలకు రేవంత్ దిశానిర్దేశం చేశారు.

### గడీల దగ్గర కాపలా కుక్కలా చిరుమర్తి

కాంగ్రెస్ నుంచి గెలిచిన చిరుమర్తి లింగయ్య గడీల దగ్గర కాపలా కుక్కలా మారి నకిరేకల్ నియోజకవర్గ ప్రజలను తాకట్టు పెట్టాడని రేవంత్ ఆగ్రహం వ్యక్తం చేశారు. నమ్మిన కార్యకర్తలను, నమ్మి ఓట్లేసిన ప్రజలను గుండెలపై తన్ని పార్టీ ఫిరాయించిన 12 మంది ఎమ్మెల్యేలను అసెంబ్లీ గేటు తాకనివ్వొద్దని, వంద మీటర్ల గోతి తీసి పాతిపెట్టాలని పేర్కొన్నారు. భవిష్యత్‌లో ఎవడైనా పార్టీ ఫిరాయిం చాలంటే భయపడేలా ఓటర్లు చరిత్రాత్మక తీర్పు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. ఓటుకు రూ.10 వేలు పంచి గెలవాలని మాయలోనిలాగా కేసీఆర్ ప్రయత్నాలు చేస్తున్నాడని, కేసీఆర్ పంచే పది వేలల్లో ఒక్క రూపాయి తగ్గినా స్థానిక బీఆర్ఎస్ అభ్యర్థి మింగినట్లేనని.. మొత్తం పది వేలు తీసుకుని కాంగ్రెసకు ఓటు వేయాలని కోరారు.

### నాలుగు గంటలు వేచి చూసిన జనం

మధ్యాహ్నం ఒంటి గంటకు నల్లగొండ జిల్లా నకిరేకల్ బహిరంగసభలో రేవంత్ ప్రసంగించాల్సి ఉండటంతో హెలికాప్టర్ నిర్ణీత సమయానికే నకిరేకల్‌కు చేరుకున్నా వాతావరణం అనుకూలిం చలేదు. దీంతో పైలట్ హెలికాప్టర్‌ను కిందకు దించకుండా తిరిగి బేగంపేటకు తీసుకెళ్లారు. అక్కడి నుంచి రేవంత్‌రెడ్డి రోడ్డు మార్గంలో నకిరేకల్‌కు సాయంత్రం 5 గంటలకు చేరుకున్నారు. ఒంటిగంట నుంచి సాయంత్రం 5 వరకు జనం ఆయన కోసం ఎదురుచూశారు. తిండి తిప్పలు పక్కన పెట్టి తన కోసం గంటలపాటు ఎదురుచూసిన వేలాదిమంది ప్రజల్ని చూస్తుంటే వెయ్యి ఏనుగుల బలం వస్తోందని రేవంత్ పేర్కొన్నారు.

### గద్దర్‌ను గేటు ముందు నిలబెట్టారు..

సీఎం కేసీఆర్‌కు పేదల పట్ల ప్రేమ లేదని, పేదల కష్టాలు తెలి యవని రేవంత్ ఆరోపించారు. ఉద్యమకారులను, అమరవీరుల కు టుంబాలను, ఏనాడూ ప్రగతిభవన్ గేటు దాటనివ్వలేదని, ప్రజా యుద్ధనౌక గద్దర్‌ను ప్రగతి భవన్ ముందు నిలబెట్టి అవమానించాడన్నారు.

యుతంగా నిర్వహించడంలో మైక్రో అబ్జర్వర్ల పాత్ర ఎంతో కీలకమని, నాగర్ కర్నూల్, కొల్లాపూర్, అచ్చంపేట నియోజక వర్గాల కేంద్ర ఎన్నికల సాధారణ పరిశీలకులు సతీష్ కుమార్, మిథిలీష్ మిశ్రాలు అన్నారు.

కలెక్టరేట్ సమావేశ మందిరంలో శుక్రవారం మైక్రో అబ్జర్వర్లకు ఓటింగ్‌పై శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా నాగర్ కర్నూల్ సాధారణ పరిశీలకులు మితిలీష్ మిశ్రా మాట్లాడుతూ స్వేచ్ఛగా, సజావుగా, పారదర్శకంగా ఎన్నికలు నిర్వహించడంతో మైక్రో అబ్జర్వర్ల పాత్ర ఎంతో కీలకమన్నారు. పోలింగ్ రోజు పో లింగ్ కేంద్రాల్లో ప్రతిఅంశాన్ని పరిశీలిస్తూ ఎప్పటికప్పుడు సమా చారం తెలియజేయాలన్నారు. మైక్రో అబ్జర్వర్ల పాత్ర ప్రతి దశలో నిర్ణయాత్మకంగా ఉంటుందన్నారు.జిల్లాలోని 210 సమస్యా త్మక పోలింగ్ కేంద్రాల్లో మైక్రోఅబ్జర్వర్లు ను ఎన్నికల సంఘం నియమించిందన్నారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలలో విధులు నిర్వహించవలసి ఉంటుందని అన్నారు. పోలింగ్ రోజున ఉదయం 5.30 కి మాక్ పోలింగ్ నిర్వహణఅలాగే మాక్ పోలింగ్ 50 ఓట్లు వేశారా లేదా పరిశీలన చేయాలని సూచించారు. 29వ తేదీ రోజునే మికు కేటాయించిన పోలింగ్ కేంద్రాలకు వెళ్లి ముందుగా పోలింగ్ కేంద్రాల మౌలిక వసతులను పరిశీలనచేయాలని సూచించారు.

30వ తేదీ పోలింగ్ రోజున ఉదయం 5:30 గంటలకు మాక్ పోలింగ్ ప్రక్రియ నుంచి పూర్తి సాయి పోలింగ్ పూర్తి అయ్యేవరకు సూక్ష్మస్థాయిలో పరిశీలన చేసిన అంశాలనుఅనెక్సర్ 28 లో నమోదు చేసి అదే రోజు రాత్రి రిసీవింగ్ సెంటర్లో నేరుగా జనరల్ అబ్జర్లకు అందజేయాలని సూచించారు.

పోలింగ్ ఉదయం 7 గంటలకే ప్రారంభం కావాలని ఏదైనా కారణాలతో ఉదయం 8గంటల వరకు కూడా వెంటనే తమకు



తెలియపరచాలన్నారు. ఏదైనా పోలింగ్ కేంద్రాల్లో ఉదయం 9 గంటల వరకు పోలింగ్ ప్రక్రియ ప్రారంభం కాకుంటే అట్టి పోలింగ్ కేంద్రాల్లో రీపోలింగ్ నిర్వహించాల్సి ఉంటుందన్నారు. కొల్లాపూర్ అచ్చంపేట నియోజకవర్గాల మరో సాధారణ పరిశీలకులు సతీష్ కుమార్ మాట్లాడుతూ మైక్రో అబ్జర్వర్ల పోలింగ్ రోజున పోలింగ్ బూత్ లో జరిగే పోలింగ్ ప్రక్రియను పరిశీలన చేయడానికి నియమించడం జరుగుతుందని, బూత్ లో ప్రతిఅంశాన్ని పరిశీలన చేయాలని సూచించారు. పి.ఓ డైరీ లో అన్ని సంఘటనలు ఎప్పటికప్పుడు నమోదు చేస్తున్నారా పరిశీలన చేయాలని అలాగే ఎంత మంది పోలింగ్ ఏజెంట్లు హాజరు అయినది లేనిది తప్పక చూడాలని అన్నారు. ముఖ్యంగా ఈవీఎంలు సరిగా అనుసంధానం చేశారా మాక్ పోలింగ్ తర్వాత క్లియర్ బటన్ నొక్కారా లేదా పరిశీలన చేయాలని సూచించారు. ఓటర్ ఐడి కార్డుల తో వచ్చి ఓటువేస్తున్నారా పరిశీలన చేయాలని అన్నారు. ఈవీఎంలు పద్ధతి ప్రకారంగా సీల్ చేసారా లేదా చూడాలని అన్నారు. 17ఏ సరిగా రాస్తున్నారా అలాగే 17సి ఏజెంట్లకు ఇచ్చారా పరిశీలన చేయాలని తెలిపారు. పోలింగ్ కేంద్రాలలో అన్ని సౌకర్యాలు కల్పించబడినవా లేదా పరిశీలన చేయాలని సూచించారు. అనంతరం ఈవీఎంల నిర్వహణ పనితీరుపై ఈవీఎం ట్రైనర్ రాఘవేందర్ శిక్షణ ఇచ్చారు. ఈ సమావేశంలో శిక్షణపర్యవేక్షణ నోడల్ అధికారి నర్సింగ్ రావు, లీడ్ బ్యాంకు మేనేజర్ కౌశల్ కిషోర్ పాండే, మైక్రో అబ్జర్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ గ్రామాన కాంగ్రెస్ ప్రచారం

### ఎంపిపి సూర్య ప్రతాప్ గౌడ్..

**యదార్థవాది, నాగర్ కర్నూల్, 24 నవంబర్:** పెద్దకొత్తపల్లి, మండలంలో గ్రామ గ్రామాన కాంగ్రెస్ ప్రచారం ముమ్మరంగా కొనసాగుతుంది. ఎంపిపి సూర్య ప్రతాప్ గౌడ్ ఆధ్వర్యం లో,మండల పరిధిలోని చంద్రకల్, వెన్నాచర్ల, ముస్టిపల్లి, గంట్రావు పల్లి,మర్రికల్, యపట్ల, మరెడ్ మన్ దిన్నేతో పాటు వివిధ గ్రామాలలో కాంగ్రెస్ ప్రచారం ముమ్మరంగా చేపట్టారు. జెడ్పీటీసీ గౌరమ్మ చంద్రయ్య, మాజీ ఎంపిపి వెంకటేశ్వరరావు,రవికుమార్, గాధరి చంద్రశేఖర్, తోపాటు నాయకులు ఇంటి ఇంటి ప్రచారం చేపట్టారు. అస్థం చేతి గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీ తో మాజీ మంత్రి వర్యులు జూపల్లి కృష్ణారావు ను గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూగ్రామాల్లో కాంగ్రెస్ గ్యారెంటీ కార్డ్స్ అందజేయడం జరిగింది.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక తెలంగాణ రాష్ట్రం లో అమలు చేయబోయే 6 గ్యారంటీ పథకాలు.

మహాలక్ష్మీ స్కీమ్,ప్రతి నెల మహిళలకు రూ.2,500, రూ.500 లకే గ్యాస్ సిలిండర్. ఆర్టీసి బస్సులో మహిళలకు ఉచిత ప్రయాణం.రైతు భరోసా,ప్రతి ఏటా రైతుకు రూ.15,000 పంట పెట్టుబడి సాయం.వ్యవసాయ కూలీలకు రూ.12,000 సాయం. వరి పంటకు రూ.500 బోనస్. గృహ జ్యోతి,ప్రతి కుటుంబానికి 200 యూనిట్ల ఫ్రీ కరెంట్. ఇందిరమ్మ ఇండ్లు ఇల్లు లేని వారికి ఇంటి స్థలం.ఇంటి నిర్మాణం కోసం రూ.5 లక్షల సాయం.ఉద్యమ కారులకు 250 గజాల ఇంటి స్థలం. యువ వికాసం, విద్యార్థులకు రూ.5 లక్షల విద్యా భరోసా కార్డ్. ప్రతి మండలంలో తెలంగాణ ఇంటర్నేషనల్ స్కూల్. చేయూత,ప్రతి నెల రూ.4,000 పెన్షన్. రాజీవ్ ఆరోగ్యశ్రీ క్రింద రూ.10.లక్షల భీమా తది తర పథకాలు అమలు చేస్తామని అన్నారు. ఈ ప్రచారములో కోళ్ల సుదర్శన్, సోషల్ మీడియా కోర్డినేటర్ వెన్న చెర్ల ఎంపీటీసీ రవికుమార్, ఎండి నిరంజన్ లక్ష్మీకాంతం, నారాయణ గౌడ్, రమేష్ బాబు, ఎండి ఇంతేజ్ , తది తరులు పాల్గొన్నారు.

## బహుజనులు ఆలోచించి ఓటు వేయాలి

### వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ కు మద్దతు తెలపాలి

**యదార్థవాది, మంథని, 24 నవంబర్:** మంథని నియోజకవర్గ బహుజనులు వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో ఆలోచించి ఓటేయాలని, అభివృద్ధిని కాంక్షించే కాంగ్రెస్ పార్టీకి మద్దతు తెలపాలని ఎంపీపీ కొండ శంకర్, నాగారం సర్పంచ్ బూడిద మల్లేష్ లుపేర్కొన్నారు. శుక్రవారం మంథని పట్టణం ప్రెస్ క్లబ్ లో పార్టీ చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ మంథని నియోజక వర్గంలోని అన్ని మండలాల్లో బహుజనులు ఏకమై వచ్చే అసెంబ్లీఎన్నికల్లో మంథని ఎమ్మెల్యేగా కాంగ్రెస్ అభ్యర్థి దుద్దిళ్ళ శ్రీధర్ బాబును ఆశీర్వదించి, అసెంబ్లీకి పంపాలని పేర్కొన్నారు. మహారాష్ట్రలోని మంథని వాసులను మర్యాదపూర్వకంగా కలవడం జరిగిందని, వచ్చిఎన్నికల్లో కాంగ్రెస్ కు మద్దతు తెలపడం ఆనందంగా ఉందని వారన్నారు. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ నివసించినటువంటి రాజగృహాన్ని సందర్శించడం ఒక గొప్ప అనుభూతిని,ఆ రాజగృహం ప్రజలకు ఎంతగానో ఉపయోగపడుతుందని వారు పేర్కొన్నారు. మంథనిలో ఉన్నటువంటి రాజ గృహం వారి సొంతానికే కాకుండా ప్రజలకు



ఉపయోగపడడం లేదని వారు వాపోయారు.బహుజన వాదాన్ని ఎత్తుకున్న నాయకుడు బహుజనల ప్రయోజనాల కోసం పనిచేయకపోవడంతో ఆ వర్గానికి చెందిన నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నట్లు వారు స్పష్టం చేశారు. ఇప్పటికైనా బహుజనులు మేలుకొని వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి మద్దతు తెలిపాలని వారు కోరారు. ఈ విలేకరుల సమావేశంలో వైస్ ఎంపీపీ కొమ్మిడి స్వరూప్ రెడ్డి, మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్అజీమ్ ఖాన్, నాయకులు మూల పురుషోత్త రెడ్డి, పర్శ శ్రీనివాస్ లు పాల్గొన్నారు.

## బీసీలు ఏకమైతేనే రాజ్యాధికారం




**యదార్థవాది, మెదక్ 24 నవంబర్:** బీసీలు ఏకమైతేనే రాజ్యా ధికారం సాధ్యమవుతుం దని జాతీయ బీసీ కమి షన్ వైస్ చైర్మన్ డాక్టర్ లోకేశ్‌కుమార్ ప్రజాపతి పేర్కొన్నారు. జిల్లా కేం ద్రంలోని మాయ గార్డెన్ లో శుక్రవారం బీసీ కు లాల ఐక్య వేదిక ఆధ్వర్యంలో నిర్వహిం చిన బీసీల ఆత్మీయ సమ్మేళనానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ఇచ్చిన మాట నిలబెట్టుకునే వ్యక్తి ప్రధాని మోదీ అన్నారు. రాష్ట్రంలో 60 శాతం పైగా బీసీ జనాభా ఉన్నా రాజకీయ పార్టీలు బీసీ సామాజిక వర్గాలను పూర్తిగా విస్మరించాయని చెప్పారు. బీసీ ముఖ్యమంత్రి ఉన్నప్పుడే రిజర్వేషన్ దక్కుతుందన్నారు. 70 ఏళ్ల కాంగ్రెస్ పాలనలో బీసీ కమిషన్ కు రాజ్యాంగ బద్ధత కల్పించలేదని,.. బీజేపీ అధికారంలోకి వచ్చాక జాతీయ వెనుకబడిన తరగతుల కమిషన్ కు రాజ్యాంగ బద్ధతా కల్పించిందన్నారు. దళితుడిని సీఎం చేస్తానన్న కేసీఆర్ మాట తప్పారని దీనిపై బీసీ సమాజం ఆలోచించాలన్నారు. బీజేపీకి ఒక్కసారి అవకాశం కల్పిస్తే బీసీలు అభివృద్ధి చెందుతారని చెప్పారు. తెలంగాణలో గడీల పాలన నడుస్తోందని ఏ ఆశయాల కోసం తెలంగాణ సాధించుకున్నామో అవి నెరవేరలేదన్నారు. సీఎం స్థానం బీజేపీ బీసీలకు ఇవ్వడం బీసీ సమాజానికి గర్వకారణమని పేర్కొన్నారు. బడుగులంతా ఏకమైతే ఏ రాజకీయ పార్టీ మనుగడ సాగించలేదని ఆయన స్పష్టం చేశారు. బీసీలు ఐక్యంగా తమ ఓటు హక్కుతో సత్తా చాటాలని ఆయన పిలుపునిచ్చారు. ఇది రహస్య బ్యాలెట్ అని మీరు ప్రతి ఒక్కరూ మీ ఆత్మసాక్షిగా ఓట్లు వేయాలని పిలుపునిచ్చారు. ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా బీసీల ఆత్మగౌరవాన్ని నిలబెట్టాలని ఆయన పిలుపునిచ్చారు. అత్యధిక శాతానికి పైగా ఉన్న బడుగులంతా ఈ ఎన్నికలను సవాల్‌గా తీసుకుని బీసీ అభ్యర్థుల గెలుపు కోసం కృషి చేయాల్సిందిగా ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఓబీసీ మోర్చా జాతీయ కార్యవర్గ సభ్యులు హర్యానా మేయర్ మధన్ చౌహాన్ బీసీ సంఘాల మహిళ రాష్ట్ర నాయకురాలు ఆకుల విజయ నాగ పరిమిల వివిధ బీసీ కుల సంఘాల అధ్యక్ష కార్యదర్శులు బెండ వీణా మంజుల మాయ శంకర్ రమేష్ గౌడ్ బండ నరేందర్ గొల్ల పవన్ కుమార్ రవీందర్ చారి శ్రీనివాస్ చారి విప్లవ్ కుమార్ సుభాష్ గౌడ్ వినయ్ జైస్వాల్ జ్వాల సాయిబాబా ప్రసాద్ యాదవ్ నర్సింలు సోమ కృష్ణ నంగి పవన్ తోపాటు వేలాది బీసీలు పాల్గొన్నారు.



బీఆర్ ఎస్ సవతి తల్లి ప్రేమ చూపిందని మెదక్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు మహ్మద్ హఫీజ్ ఆరోపించారు. ఈ మేరకు శుక్రవారం ఆయన విలే ఖర్లతో మాట్లాడుతూ ఉద్యోగుల సమస్య లపట్ల బీఆర్ ఎస్ ప్రభుత్వానికి చిత్త శుద్ధి లేదన్నారు. ఉద్యోగులను తీవ్ర అన్యాయానికి గురి చేశారని మండిపడ్డారు. పీ ఆర్ సీ మంజూరులో కేసీఆర్ తీవ్ర వివక్ష ప్రదర్శించారన్నారు. మూడు సంవత్సరాలు ఆలస్యంగా పీఆర్ సీని మంజూరు చేశారని పేర్కొన్నారు. ఫలితంగా ఉద్యోగులకు ఆర్థికపరమైన సమస్యలు ఎదుర్కొన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కరవు భత్యం (డీఏ) మంజూరులోనూ తీవ్రమైన జాప్యం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటి వరకు 9 శాతం డీఏ పెండింగ్ లో ఉందన్నారు. డీఏ మంజూరు చేయకుండా 5 శాతం మధ్యంతర భృతి కల్పిస్తూ ఏకపక్ష నిర్ణయం తీసుకున్నారని ఆరోపించారు. ఉద్యోగులతో సంప్రదింపులు లేకుండా మధ్యంతర భృతి ప్రకటించడం శోచనీ యమన్నారు.

## భారాస అంటే అభివృద్ధి.. కాంగ్రెస్ అంటే కష్టాలు

- ఎంపీటీసీ నున్న మల్లికార్జున్



**యదార్థవాది, డోర్నకల్ నవంబర్ 24:** ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు బీఆర్ఎస్ ఎంపీటీసీ నున్న మల్లికార్జున్ వివరించారు.శుక్రవారం ఉయ్యాలవాడ గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ నేతలు 70 ఏళ్లుగా మాయ మాటలు చెబుతూ అధికారంలో కొనసాగారు తప్ప.. ప్రజలకు ఎలాంటి మేలు చేకూర్చలేదని ఆయన మండిపడ్డారు. ఎన్నికల ముందు మాత్రమే ప్రజల ముందుకు వచ్చి అడ్డగోలు హామీలు ఇస్తూ మోసగించడమే వారి లక్ష్యం అన్నారు.ప్రభుత్వం మంచి పథకాలు అమలు చేస్తుంటే ప్రోత్సహించాల్సింది పోయి తమ స్వలాభం కోసం లేని పోని పసలేని విమర్శలు చేయడమే లక్ష్యంగా ప్రతిపక్ష పార్టీలు వ్యవహరిస్తున్నాయని ఆరోపించారు. రైతులకు అవసరమైన విద్యుత్, నీళ్లు అందించిన ఘనత కేసీఆర్ కే దక్కుతుందని ఇదే విషయం గ్రామాల్లో ఏ ఒక్కరిని అడిగినా చెబుతారన్నారు.

అంతేకాదు.. పెన్షన్లు, ఇచ్చి రోడ్డు వేసి గ్రామా లను అభివృద్ధి చేసింది బీఆర్ఎస్ ప్రభుత్వం అని ఘంటాపథంగా చెబుతారన్నారు. కాంగ్రెస్ నేతలు కేవలం పదవుల కోసం పాకులాడుతున్నారు తప్ప.. ప్రజా క్షేమాన్ని కాదన్నారు. 50 ఏళ్ల అధికారంలో ఉన్నప్పుడు చేయని అభివృద్ధి ఇప్పుడు చేస్తామంటే ఎవరు నమ్ముతారని ఆయన ప్రశ్నించారు. వాస్తవాలు చెప్పే వారి మాటలు మాత్రమే ప్రజలు విశ్వసిస్తారని చెప్పారు.ఈ ఎన్నికల్లో ఎమ్మెల్యే అభ్యర్థి రెడ్యానాయక్ ను భారీ మెజార్టీతో ఆశీర్వదిం చాలని గ్రామస్తులను కోరారు.కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు నున్నా జగన్,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మేచ్చా ఆధ్వర్యంలో బిఆర్ఎస్‌లోకి చేరికలు



**యదార్థవాది,అన్నపురెడ్డిపల్లి - 24, నవంబర్ :** మండలం లోని భీమని గూడెం గ్రామానికి చెందిన పలువురు ఎమ్మెల్యే మేచ్చా నాగేశ్వరరావు ఆధ్వర్యంలో బిఆర్ ఎస్ పార్టీలో శుక్రవారం చేరారు. మడకం వెంకటేశ్వర్లు, కాక ప్రసాద్, మాజీ సర్పంచ్ సడియం వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీనీ వీడి కొందరు బిఆర్ ఎస్ లో చేరారు. ఈ సందర్భంగా వారందరికీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మళ్లీ రాష్ట్రంలో వచ్చేది బిఆర్ఎస్ప్రభుత్వమే నన్నారు. స్థానికంగా వేరే వారు గెలిచినా పెద్దగా ఉపయోగం ఉండదన్నారు. ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు, ముఖ్యమంత్రి కేసీఆర్ సారథ్యంలో అనేక పనులు చేశారని గుర్తు చేసారు. ఈ కార్యక్రమంలో వార్సా చంటి, మాజీ సర్పంచ్ సడియం వెంకటేశ్వర్లు, సడియం సతీష్, ముఖ్య నాయకులు పాల్గొన్నారు.



యదార్థవాది, వికారాబాద్, 24 నవంబర్ : అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న వేళ వికారాబాద్ జిల్లా తాండూరులో ఐటీ దాడులు కలకలం సృష్టించాయి. యలాల మండలం జుక్కేపల్లి సమీపంలోని ఆర్‌బీఎల్ ఫ్యాక్టరీలో సోదాలు నిర్వహిస్తున్నారు. అదికాంగ్రెస్ట్ పార్టీ అభ్యర్థి మనోహర్ రెడ్డి సోదరుడు శ్రీనివాస్ రెడ్డికి చెందినది కావడం విశేషం. ఫ్యాక్టరీతోపాటు ఆయన నివాసంలోనూ తనిఖీలు చేస్తున్నారు. ఇటీవల చెన్నూరు కాంగ్రెస్ అభ్యర్థి గడ్డం వివేక్‌నివాసంతోపాటు కార్యాలయాల్లోనూ ఐటీ, ఈడీ అధికారులు సోదాలు నిర్వహించిన విషయం తెలిసిందే. వివేక్‌కు చెందిన కంపెనీ అకౌంట్‌లోని డబ్బు పెద్దమొత్తంలో ఓ సెక్యూరిటీ ఏజెన్సీ అకౌంట్‌కు ట్రాన్స్‌ఫర్‌అవడం, ఈడీ సూచనమేరకు బ్యాంకు అధికారులు ఆ మొత్తాన్ని సీజ్ చేశారు. అంతకుముందు హైదరాబాద్‌లోని రామంతాపూర్‌లో రూ.50 లక్షలు పట్టుబడ్డాయి.

## భారతీయ నేవీ అధికారుల మరణ శిక్షపై భారత సర్కార్ సవాల్

### పిటీషన్‌ను విచారణకు అంగీకరించిన ఖతార్ కోర్టు




యదార్థవాది, న్యూఢిల్లీ, 24 నవంబర్ : భారతీయ నేవీకి చెందిన 8 మందికి ఖతార్ కోర్టు మరణశిక్ష విధించిన విషయం తెలిసిందే. ఆ శిక్షను సవాల్ చేస్తూ భారత సర్కార్ దాఖలు చేసిన పిటీషన్‌ను ఖతార్ కోర్టు విచారణకు అంగీకరించింది.అయితే త్వరలోనే ఆ కేసు విచారణ తేదీని కోర్టు ప్రకటించనున్నది. గూఢచర్యం కింద ఖతార్ ఇంటెలిజెన్స్ ఏజెన్సీ ఆగస్టు 2022లో 8 మందిని అరెస్టు చేసింది. కానీ ఖతార్ ప్రభుత్వం మాత్రం ఇప్పటివరకు ఎటువంటి ఆరోపణలు చేయలేదు. అనేక సార్లు బెయిల్ పిటీషన్‌ను పెట్టుకున్నా.. ఖతార్ సర్కార్ వాటిని తిరస్కరించింది. అరెస్టు అయినవారిలో కమాండర్ పూర్ణేందు తివారి, కమాండర్ సుగుణాకర్పాకాల, కమాండర్ అమిత్ నాగ్‌పాల్, కమాండర్ సంజీవ్ గుప్తా, కెప్టెన్ నవతేజ్ సింగ్ గిల్, కెప్టెన్ బీరేంద్ర కుమార్ వర్మ, కెప్టెన్ సురభ్ వాసిత్, సెయిలర్ రాగేశ్ గోపాకుమార్ ఉన్నారు. అరెస్టు అయిన నేవీఆఫీసర్లు అందరూ దాదాపు 20 ఏళ్ల పాటు సర్వీస్‌లో ఉన్నారు.

## బిజెపి లీడర్లు కార్యకర్తలకు నూతన ఉత్సాహం నింపుతున్న లక్ష్మి సుకన్య



యదార్థవాది, భద్రాచలం, 24 నవంబర్ : బిజెపి పార్టీ పై గల అభిమానం తో ఏపీ రాష్ట్రం గుంటూరుకు చెందిన బిజెపి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మహిళా మోర్చ నాయకురాలు పంద్రంగి లక్ష్మి సుకన్య బిజెపి స్టార్ క్యాంపెనర్గా భద్రాచలంలో తమ ప్రచారాన్ని కొనసాగిస్తున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ లక్ష్మి సుకన్యరాకతో భద్రాచలం బిజెపి లీడర్లు కార్యకర్తలు నూతన ఉత్సాహంతో ప్రచారాన్ని పరుగులు పెట్టిస్తున్నారు. ఆమె మృదువైన మాటలకు ఆకర్షితులై దుమ్ముగూడెం మండలం పౌలూరిపేట గ్రామంలో 80 కుటుంబాలు భద్రాచలం బిజెపి అభ్యర్థి కుంజా ధర్మా రావు, పంద్రంగి లక్ష్మి సుకన్య ఆధ్వర్యంలో బిజెపి పార్టీలో చేరారు. ముఖ్యంగా మురికివాడలో మహిళలతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకుంటూ బిజెపికి ఓటు వేయడం ద్వారా భవిష్యత్తు బాగుంటుందని ఆవిడ ఉపన్యాసాలకు యువత మహిళలు బాగా ఆకర్షితులవుతున్నారు.

## స్థానిక ఎమ్మెల్యే కావాలా ఢిల్లీ రిమోట్ ఎమ్మెయే కావాలా

యదార్థవాది, హైదరాబాద్, 24 నవంబర్ : ఢిల్లీ రిమోట్ తో పనిచేసే ఎమ్మెల్యే కావాలా స్థానికంగా ఉండి సమస్యలు పరిష్కరించే ఎమ్మెల్యే కావాలా అంబర్ పేట నియోజకవర్గం ఓటర్లు ఒకసారి ఆలోచించుకోవాలని బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి, ఎమ్మెల్యేకాలేరు వెంకటేష్ కోరారు. ఈరోజు అంబర్ పేటలో అమిత్ షా, రేవంత్ రెడ్డి ఇద్దరు రోడ్డు షో నిర్వహిస్తున్నారని ఈ సందర్భంగా ప్రజలు ఆలోచించి స్థానికంగా ఉండే అభ్యర్థికి ముఖ్యంగా కారు గుర్తుకు ఓటు వేసిగెలిపించాలన్నారు. కర్ణాటక ఉపముఖ్యమంత్రి శివకుమార్ కూడా ఇక్కడ ప్రచారం చేస్తున్నారని కర్ణాటకలో ఇచ్చిన హామీలను నిలబెట్టుకొని అమలు చేసి వాళ్ళు ఇక్కడ ప్రచారం చేస్తే బాగుంటుండే అనిహితవు పలికారు. అంబర్ పేట నియోజకవర్గ ఎమ్మెల్యే,బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కాలేరు వెంకటేష్ ప్రచారనీ లో దూకుడు పెంచారు. కాచిగూడ బాలప్పబాడ, లింగంపల్లి కురుమ బస్తీ, చెప్పల్ బజార్ లో ప్రచారనీ నిర్వహించారు.బీఆర్ఎస్ గెలుపుకు తిరుగులేదు. కాలేరు కి అడ్డు లేదు అన్న నినాదాలతో హోరెత్తింది. ఈ కార్యక్రమం లో కాచిగూడ డివిజన్ అధ్యక్షుడు భీష్మ దేవ్,ప్రజలు బిఆర్ఎస్ నాయకులు,మహిళా నేతలుమరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

- ఆదరించి ఆశీర్వదిస్తే ఐదేండ్లు సేవకుడిగా పనిచేస్తా
- బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధూకర్

యదార్థవాది, మంథని, 24 నవంబర్ : మీ కళ్ల ముందే బీసీ బిడ్డగా ఎదిగితే కాంగ్రెస్సోళ్లకు అడ్డుగా ఉన్నానని అంతం చేయాలని చూస్తున్నారని బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధూకర్ ఆవేదన వ్యక్తం చేశారు. అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో బాగంగా శుక్రవారం రామగిరి మండలం రామయ్యపల్లి, రాజాపూర్, ఆదివారంపేట గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికి తిరుగుతూ బీఆర్ఎస్ పార్టీ ఎన్నికల మేనీఫెస్టో, ప్రభుత్వ పథకాలు, సేవలను వివరిస్తూ ఓట్లు అభ్యర్థించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఒక సామాన్య కుటుంబంలో జన్మించి మీ అందరి ఆశీస్సులతో ఈ స్థాయికి ఎదిగి మీ తమ్ముడిలా అన్నలా కొడుకులా పనిచేస్తుంటే అబద్దాలు అసత్య ప్రచారాలతో దూరం చేయాలని చూస్తున్నారని ఆయన అన్నారు. రామగిరి మండలానికి చెందిన గరీబు బిడ్డ అని గౌరవంగా బతుకాలని అందలం ఎక్కిస్తే ఈనాడు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పంచనచేరి తనపైనే బురదజల్లుతున్నారని అన్నారు. ఒక ప్రజాప్రతినిధిగా తోటి ప్రజాప్రతినిధులతో మంచిగా ఉండాలని చెప్పితే తమను తిట్టారని, బెదరించారంటూ మీడియా ముందుకు వచ్చి అనేక సాక్ష్యాలు న్నాయని చెప్పారని, ఈనాటికి ఆ సాక్ష్యాలు ఎందుకు చూపించడం లేదని ప్రశ్నించారు. సదరు ప్రజాప్రతినిధి చెక్కులపై సంతకాలు పెట్టినవి, వికలాంగుడి భూమి లాక్కున్న రికార్డులు తమ వద్ద ఉన్నాయని ఆయన వివరించారు. ఓడేడ్ గ్రామానికి చెందిన సర్పంచ్ మీనాజీపేటకు పోయి అక్కడి మాజీ జెడ్పీటీసీపై దాడి చేసి ఆ ఘటనలో తనను బాధ్యుడిని చేసి కేసు పెట్టారని, అంతేకాకుండా సదరు సర్పంచ్ ఒరే పుట్ట మధూ నీ అంతుచూస్తా...కాంగ్రెస్ కార్యకర్తలంతా బీఆర్ఎస్ నాయకుల ఇండ్లపై దాడులు చేయండి అంటూ నినాదాలు చేసిన తీరుపై ప్రజలు ఆలోచన చేయాలన్నారు. తన అడ్డు తొలగించుకుంటే ఇక హైదరాబాద్‌లో ఉండే పాలన చేయవచ్చని బావిస్తున్నాడని అన్నారు. ఎన్నికల రాంగానే ఏం జరుగుతుందో ఆలోచన చేయక పోవడం మూలంగా పెద్ద ప్రమాదం పొంచి ఉందని, ప్రజలు,



యువకులు ఆలోచన చేయాలని ఆయన పిలుపునిచ్చారు. తనకు నాలుగేండ్లు ఎమ్మెల్యేగా అవకాశం ఇస్తే ఎంతో అభివృద్ధి చేశానని, ఎంతో మంది పేద బిడ్డల పెండ్లిళ్ళు, కేసీఆర్ పథకాలను అమలు చేశానని, అభివృద్ధి, సేవలు మీ కళ్ల ముందే సాక్ష్యాలుగా ఉన్నాయన్నారు. ఆనాటి నుంచి ఈనాటి వరకు తాను ఓట్లతో సంబంధం లేకుండా పనిచేశానని, గత ఎన్నికల్లో ఓడిపోయినా ప్రజలను కుటుంబసభ్యులుగా బావించి తనవంతు సాయం చేశానన్నారు. ఎన్నికలు వస్తే పైసలు, గడియారాలు, చీరలు పంచి అధికారంలోకి రావచ్చనే ఆలోచన తప్ప ఓట్లు వేసిన ప్రజలకు సాయం చేయాలనే ఆలోచన కాంగ్రెస్ అభ్యర్థికి లేదన్నారు. ఐదేండ్లు అవకాశం ఇస్తే కనీసం చెంచెడు నీళ్లు పోసిండా, ఓ ఆడబిడ్డ పెండ్లికి పుస్తె మట్టెలు, పేద విద్యార్థి చదువుకు సాయం చేసిండా అని ఆయన ప్రశ్నించారు. ఆనాడు కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నప్పుడు ఏం చేయలేదని, ఈనాడు ఎమ్మెల్యేగా ఉండి కూడా ఏమి చేయలేదని ఆయన విమర్శించారు. ఇప్పటికే బీఆర్ఎస్ ప్రభుత్వం అనేక పథకాలు అమలు చేస్తుందని, మళ్లీ అధికారంలోకి రాంగానే వాటితో పాటు రైతుబీమా తరహాలో కేసీఆర్ బీమా, సౌబాగ్యలక్ష్మి పేరిట ప్రతి గృహిణికి ఇంటి అవసరాల కోసం రూ.3వేలు, రైతుబంధు పెట్టుబడ సాయం, ఆసరా పెంచన్‌ల పెంపులతో పాటు గొప్ప పథకాలు అమలు అవుతాయన్నారు. ఈ పథకాలతో పాటు తాను ఎమ్మెల్యేగా గెలిచిన వెంటనే పేదింటి ఆడబిడ్డలకు పెండ్లి, హైదరాబాద్‌లో చదువుకునే విద్యార్థులకు హస్టల్ వసతి కల్పించి రూపాయి ఖర్చు లేకుండా చదవిస్తానని, గృహలక్ష్మి పథకం ద్వారా ఇల్లు లేని ప్రతి ఒక్కరికి మూడు లక్షలతో పాటు తాను కొంత సాయం అందించి ఇల్లు నిర్మించి ఇస్తానని హమీ ఇచ్చారు. మీ బిడ్డల భవిష్యత్ బాగు కోసం ఆలోచన చేయాలని, ఎమ్మెల్యేగా ఆదరించి ఆశీర్వదిస్తే ఐదేండ్లు మీ సేవకుడిగా పనిచేస్తానని ఆయన హమీ ఇచ్చారు.

## ఫ్లెక్సీతో వినూత్న ప్రచారం చేసిన వీరాభిమాని



యదార్థవాది,కరీంనగర్,24 నవంబర్: రాష్ట్రంలో సంక్షేమ పాలన అందిస్తున్న కేసీఆర్ మూడవసారి ముఖ్యమంత్రి కావాలని స్వచ్ఛందంగా ఫ్లెక్సీ దరించి మైక్ తో వినూత్న ప్రచారం చేస్తున్న సిద్దిపేట జిల్లా చేర్యాల వాస్తవ్యుడు మనోహర్. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణలో పేదింట దేవుడులా వారి అవసరాల్ని అడక్కుండానే తీర్చడానికి కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలకు ఆకర్షితుడై బీఆర్ఎస్ స్వచ్ఛంద కార్యకర్తగా రంగంలోకి దిగి కరీంనగర్ నియోజకవర్గాన్ని మంత్రి గంగుల అభివృద్ధి చేస్తున్న తీరుతో నగరంలో విస్తృతంగా తిరుగుతూ బీఆర్ఎస్ చేసిన మంచిని గంగుల చేసిన అభివృద్దినీ తనదైన శైలిలో వివరిస్తున్నానని తెలిపారు. కళ్యాణలక్ష్మీ షాదీముబారక్ ఇంటింటికి నీళ్లు రైతుబందు ఆరోగ్యశ్రీ కేసీఆర్ కిట్ వంటి సర్కార్ చేపట్టిన ప్రతీ సంక్షేమ కార్యక్రమం పేదలకు ఎలా ఉపయోగపడుతుందో వివరిస్తుంటే ప్రజలు ఆసక్తిగా వింటున్నారని కరీంనగర్ కోసం కాళ్లు విరగొట్టు కున్నాడని పట్టిన పట్టు విడవడని నగరం కోసం తన సర్వస్వం దారపోస్తాడని అడగకుండానే వరాలు ఇచ్చే దేవుడని గంగులని కొనియాడిన మనోహర్ పుట్టిన బిడ్డ నుండి పండు ముసలి వరకూ సైతం గంగుల చేసిన మంచిని గుర్తిస్తారన్నారు తన బంధువులంతా కరీంనగర్లో ఉన్నారని వారంతా గంగుల చేస్తున్న అభివృద్ధి గురించి చెప్పారని తను సైతం ప్రత్యక్షంగా చూసానని కరీంనగర్ బీముడని మంచిని పంచే గంగుల గెలవాలని తను విఘ్నేశ్వరున్ని ప్రార్థిస్తూ ప్రచారం నిర్వహిస్తున్నట్టు తెలియజేసాడు. తన స్వంత ఖర్చులతో కరీంనగర్ నియోజకవర్గం మొత్తం తిరుగుతున్నానని తన కుటంభ సభ్యులు సైతం గంగుల గెలుపులో పాలుపంచు కొమ్మని ఆశీర్వదించి పంపారని తెలిపారు. మనోహర్ లాంటి అభిమానిని సంపాదించుకున్న గంగుల కమలాకర్ గెలుపు ఎప్పుడో ఖాయమైందని ఇక్కడి ప్రజలు అనుకోవడం విశేషం.

## జగన్, సీబీఐకి సుప్రీంకోర్టు నోటీసులు

(మొదటి పేజీ తరువాయి భాగం)

పిటిషన్‌పై సుప్రీంకోర్టు శుక్రవారం విచారణ జరిపింది. జగన్, సీబీఐ సహా ప్రతివాదులందరికీ జస్టిస్ అభయ్ ఓకా, జస్టిస్ పంకజ్ మిట్టల్ నేతృత్వంలోని ధర్మాసనం నోటీసులు జారీ చేసింది. జగన్ బెయిల్‌ను సీబీఐ, ఈడీ కనీసం సవాల్ చేయలేదని ఎంపీ తరఫు న్యాయవాది కోర్టు దృష్టికి తీసుకొచ్చారు. పదేండ్లుగా జగన్ బెయిల్‌పై ఉన్నారని, అధికారంలోకి వచ్చాక సాక్ష్యాలు చెరిపేస్తున్నారని, కేసు తీవ్రత దృష్ట్యా వెంటనే బెయిల్ రద్దు చేయాలని కోరారు. అయితే, సాక్ష్యాలు చెరిపేస్తున్నారనడానికి ఆధారాలు ఏమైనా ఉన్నాయా? అని ధర్మాసనం ప్రశ్నించింది. తదుపరి విచారణను జనవరి మొదటి వారానికి వాయిదా వేసింది. జగన్ బెయిల్ రద్దు చేయాలంటూ ఎంపీ రఘురామ తెలంగాణ హైకోర్టులో వేసిన పిటిషన్‌ను కోర్టు కొట్టివేసింది. ఆ తీర్పును సవాల్ చేస్తూ ఆయన సుప్రీంకోర్టును ఆశ్రయించారు.

## టీటీడీపీ ఛీఫ్ ఎవరు

యదార్థవాది, హైదరాబాద్, 24 నవంబర్ : తెలంగాణ టీడీపీ అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్ రాజీనామా చేసి బీఆర్ఎస్ లో చేరిపోయారు. ఇప్పుడు తెలంగాణ టీడీపీ అధ్యక్షుడు లేరు. తదుపరి ఎవరికి చాన్సిస్తారన్నదానిపై టీడీపీలో చర్చలు జరుగుతున్నాయి. అయితే ప్రస్తుతం ఎన్నికలు జరుగుతున్నందున కొత్త అధ్యక్షుడి నియామకంపై చంద్రబాబు ఎలాంటి నిర్ణయం తీసుకునే అవకాశం లేదని చెబుతున్నారు. తెలంగాణ ఎన్నికలు పూర్తయిన తర్వాత రాజకీయాల్ని బట్టి తదుపరి కార్యాచరణ ఖరారు చేసుకునే అవకాశం ఉంది. అయితే పార్టీ అధ్యక్ష పదవి కోసం గట్టిగా ప్రయత్నిస్తున్న ఆశావహులు చాలా మంది ఉన్నారు .తెలంగాణ టీడీపీ నుంచి చాలా మంది నేతలు వెళ్లిపోయారు. సీనియర్లు అందరూ ఎవరి దారి వారు చూసుకున్నారు. కానీ పార్టీని అంటి పెట్టుకుని ఇంకా చాలా మంది నేతలు ఉన్నాయి. వారిలో అరవింద్ కుమార్ గౌడ్ కీలకంగా ఉంటున్నారు. ఈ సారి ఆయన తనకు పార్టీ అధ్యక్ష పదవి ఇస్తారని ఆశిస్తున్నారు. గతంలో వివిధ సమీకరణాలతో అరవింద్ కుమార్ గౌడ్ కు అవకాశాలు లభించలేదు. టీడీపీ మాజీ నేత దేవేందర్ గౌడ్ కు దగ్గర బంధువు అయిన అరవింద్ కుమార్ గౌడ్.. పార్టీలో తనకు అవకాశాలు వచ్చినా రాకపోయినా పార్టీ కోసం కష్టపడుతున్నారు. అలాగే నన్నూరి నర్సిరెడ్డి, తిరునగరి జ్యోష్న లాంటి నేతుల కూడా కష్టపడుతున్నారు. ఇటీవల కాట్రగడ్డ ప్రసూన కూడా యాక్టివ్ గా మారారు. వీరందరితోపాటు మరికొంత మంది నేతల పేర్లను చంద్రబాబు పరిశీలించే అవకాశం ఉంది. తెలుగుదేశం పార్టీ ఎన్నికల్లో పోటీ చేయడం లేదు. కానీ టీడీపీ మద్దతు కోసం అన్ని పార్టీలు ప్రయత్నిస్తున్నారు. తెలుగుదేశం పార్టీ క్యాడర్ .. టీడీపీ సానుభూతి పరుల ఓట్లు తమకే దక్కుతాయని ఆ పార్టీ జెండాలను పట్టుకుని మరీ పలు చోట్ల కాంగ్రెస్, బీఆర్ఎస్ అభ్యర్థులు టీడీపీ జెండాలతో ప్రచారం చేసుకుంటున్నారు. ఆ పార్టీ నేతలు తమ నియోజకవర్గాల్లో ఉంటే.. వారిని తమ ప్రచారంలో తిప్పుకుంటున్నారు. వీటన్నింటినీ చూస్తే తెలుగుదేశం పార్టీకి మంచి ఆదరణ ఉంటుందని ఆ పార్టీ నేతలు అంచనాకు వస్తున్నారు. చంద్రబాబు అరెస్టు తర్వాత ఆయనకు తెలంగాణలో వివిధ ప్రాంతాల్లో వచ్చిన మద్దతు కూడా టీడీపీ బలానికి సూచికగా బావిస్తున్నారు.

ఈ ఎన్నికల్లో టీడీపీ సానుభూతిపరులు ఫలానా పార్టీకి లేదా కూటమికి మద్దతుగా ఓటు వేయాలని చంద్రబాబు పిలుపునిచ్చే అవకాశం లేదని టీడీపీ వర్గాలు చెబుతున్నాయి. అయితే వారు ఏ పార్టీకి అయినా ఓటు వేసుకోవచ్చని.. మద్దతు ఇవ్వవొచ్చన్న సంకేతాలు మాత్రం పంపారు. ఇతర పార్టీలు తమకు టీడీపీ మద్దతు ఉందని ప్రకటించుకుంటున్నా.. ఆయా పార్టీల ర్యాలీల్లో పాల్గొంటున్నా వద్దని చెప్పడం లేదు. దీంతో ఆత్మప్రబోధానుసారం ఓట్లు వేయవచ్చని చెప్పినట్లయిందని అంటున్నారు. తెలంగాణ టీడీపీ అధ్యక్షుడి ఎంపిక తర్వాత .. తదుపరి అసలు రాజకీయాన్ని ప్రారంభించే అవకాశం ఉంది.



యదార్థవాది, సిద్ధిపేట/కొండపాక 25 నవంబర్: మండల పరిధిలోని దుద్దెడ కాశవారి పల్లెలో శుక్రవారం బీఆర్ఎస్ ఎన్నికల ప్రచారంలో భాగంగా నూనె కుమార్ యాదవ్ మాట్లాడుతూ ఎన్నో త్యాగాలు ఆత్మ బలిదానాలు చేసి తెచ్చుకున్న తెలంగాణలో రాష్ట్ర ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలు చేస్తూ అభివృద్ధి పథంలో నడిపిస్తున్న కేసీఆర్ మాత్రమేనని పగటి వేశగాళ్ళ వలె కాంగ్రెస్ బిజెపి పార్టీల వారి మాటలు చెప్పి ఓట్లు అడుగుతున్నారని వాళ్ళ మాటలు విని ఓటును వృధా చేసుకోకూడదని ఇంటికి పెద్ద కొడుకు లాగా తెలంగాణ ప్రజలకు కావలసిన అన్ని సౌకర్యాలు కల్పిస్తూ దేశంలోనే తెలంగాణను అగ్రస్థానంలో కే సీ ఆర్ నిలిపాడన్నరు. మన అమూల్యమైన ఓటు హక్కు వినియోగించుకుని హ్యాట్రిక్ ముఖ్యమంత్రిగా కేసీఆర్ ను గెలిపిస్తే రాబోయే ఐదేళ్లలో ఇంకా అభివృద్ధి చెందే అవకాశం ఉంటుందన్నారు. కార్యక్రమంలో మైనార్టీ నాయకులు షేక్ ఖలీల్ ఎండి హఫీజ్ ఎండి హసన్ ఎండి. మోయిన్ ఎండి నయీమ్ ఎండి హాలీ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు..

## కారు దిగి “చెయ్యి” అందుకున్న నాయకులు

- కాంగ్రెస్లో జోష్.. కారులో కలవరం
- క్యూ కడుతున్న నాయకులు



యదార్థవాది, మహబూబాబాద్ ప్రతినిధి నవంబర్ 24: నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీకి అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో వరుసగా షాక్ లు తగులుతున్నాయి. మాజీ సర్పంచ్ మాద లావణ్య శ్రీనివాస్ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి రామచంద్రనాయక్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.లావణ్య శ్రీనివాస్ తో పాటు ఎంపీటీసీ శ్రీనివాస్,మాజీ ఎంపీపీ మేక పోతుల రమ్య శ్రీనివాస్,మాజీ మండల కో ఆప్షన్ వాజిద్, మాజీ సర్పంచ్ ఉపేందర్,మాజీ ఎంపీటీసీ బద్రు నాయక్, కాలా సుశీల్ కుమార్ జైన్ తదితరులున్నారు. ఇదిలా ఉండగా గురువారం కురవి మాజీజడ్పీటీసీ,ఆలయమాజీచైర్మన్ బాదావత్ రాము నాయక్, భారాస నాయకులు ఎర్రనాగేశ్వర్ రావు తదితరులు మాజీ ఎంపీ ఆర్ సురేందర్ రెడ్డి, నెహ్రూ నాయక్ సమక్షంలో కాంగ్రెస్లో చేరారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ.. డోర్నకల్ అభివృద్ధి మాటలకే పరిమితమైందని అన్నారు.కాంగ్రెస్ తోనే నియోజకవర్గ అభివృద్ధి సాధ్యమని ప్రజలు విశ్వసిస్తున్నారని తెలిపారు.మరి కొంతమంది ముఖ్య నాయకులు బీఆర్ఎస్ పార్టీని వీడనున్నట్లు గుసగుసలు వినిపిస్తున్నాయి.

## బీజేపీ లోకి నలబై కుటుంబాలు చేరిక



యదార్థవాది, ఆళ్లపల్లి - 24, నవంబర్ : ఆళ్లపల్లి మండలం మార్కోడు పంచాయతీ లోనీ చంద్రాపూర్, కర్నెగూడెం గ్రామాలకు చేందిన 40 కుటుంబాలు బీజేపీ పార్టీలోకి చేరినట్లు మండల అధ్యక్షులు తాటికొండ శ్రీనివాసచారి చెప్పారు. శుక్రవారం ఆయన సమక్షంలో ఈ చేరికలు జరిగాయి. ఈ సందర్భంగా శ్రీనివాసచారి మాట్లాడుతూ రాబోయే కాలంలో ఈ మండలంలో బీజేపీ ని మరింత బలోపేతం చేస్తామన్నారు. చేరిన వారిలో నాగేష్, సంజు, జీవన్, ఆకాష్, నరేందర్, నవీన్, రామూర్తి, రాంబాబు, పాపారావు, లక్షమయ్య, వెంకటనారాయణ, శ్రీను, ఎర్రయ్యలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఐపీఎల్-17 ఎప్పటి నుంచి ప్రారంభం అంటే..?

(మొదటి పేజీ తరువాయి భాగం)

తెగ చర్చించుకుంటున్నారు. అయితే ఐపీఎల్ ఎప్పుడు ప్రారంభం అవుతుందన్న న్యూస్ తాజాగా బయటకు వచ్చింది. ఐపీఎల్ 2024 మార్చి రెండో వారం నుంచి ప్రారంభం కానున్నట్లు తెలుస్తోంది. సొంతగడ్డపై ఇంగ్లండ్‌తో ఐదు టెస్టుల సిరీస్ మార్చి 11న ముగియనుండగా.. ఈ సిరీస్ ముగిసిన వెంటనే ఐపీఎల్ ప్రారంభం కానుంది. త్వరలోనే ఐపీఎల్-17 షెడ్యూల్‌పై అధికారిక ప్రకటన రానుంది. మరోవైపు డిసెంబరులో జరిగే ఐపీఎల్ మినీ వేలంపై అన్ని జట్లు దృష్టి సారించాయి. ఐపీఎల్ పాలకమండలి నిబంధనల ప్రకారం ఈనెల 26లోగా రిటెన్షన్ ఆటగాళ్ల జాబితాను ఫ్రాంఛైజీలు విడుదల చేయాల్సి ఉంది. ఇప్పటికే పలు జట్లు ట్రేడింగ్ ఆప్షన్ ద్వారా ఆటగాళ్లను స్వాప్ చేసుకున్నాయి. రొమారియో షెపర్డ్‌ను (రూ.50 లక్షలు) లక్నో సూపర్ జెయింట్స్ నుంచి ముంబై ఇండియన్స్ తీసుకోగా.. దేవదత్ పడిక్కల్‌ను (రూ.7.5 కోట్లు) రాజస్థాన్ రాయల్స్ నుంచి లక్నో సూపర్ జెయింట్స్ తీసుకున్నాయి.

# మెగా మాస్ యూనివర్స్' అంటే అర్థం?



మముత్ Mega156 షూట్ వైభవంగా ప్రారంభమవుతుంది. మెగా మాస్ బియాండ్ యూనివర్స్ కీలక షెడ్యూల్ చిత్రీకరణతో జరుగుతోంది.. అని వెల్లడించారు. మెగాస్టార్ చిరంజీవి చివరిసారిగా యాక్షన్ చిత్రం 'భోళా శంకర్'లో కనిపించారు. ఇది కెరీర్ 155వ సినిమా. చిరంజీవి తన 156వ వెంచర్ 'మెగా 156' అనే సూపర్ నేచురల్ యాక్షన్ చిత్రం షూటింగ్‌ను ప్రారంభించారు. బింబిసార ఫేం వశిష్ఠ ఈ చిత్రానికి దర్శకుడు. ఎంఎం కీరవాణి సంగీతం, ఛోటా కె నాయుడు సినిమాటోగ్రఫీ అందిస్తున్నారు. మెగా 157 - మెగా 158 అనే మరో రెండు సినిమాలు కూడా బరిలో ఉన్నాయి. చిరంజీవి 45 ఏళ్ల పాటు తెలుగు చిత్ర పరిశ్రమలో అజేయమైన స్టార్ డమ్ ని ఆస్వాధించారు. ఇప్పటికీ తన అసమానమైన ప్రదర్శనలతో ప్రేక్షకులను ఆకర్షిస్తూనే ఉన్నారు. ఈ సంవత్సరం ప్రారంభంలో మెగాస్టార్ తదుపరి సినిమా 'బింబిసార' ఫేం వశిష్టతో ఉంటుందని ప్రకటించారు. ఇప్పుడు ఈ సినిమా షూటింగ్ గురించి నిర్మాణ బృందం కొన్ని శుభవార్తలను వెల్లడించింది. ఇటీవలి ప్రారంభోత్సవం గురించి వెల్లడిస్తూ క్లాప్‌బోర్డ్ ఫోటో - శీర్షికతో పాటు సోషల్ మీడియాలో ప్రకటించింది. మముత్ Mega156 షూట్ వైభవంగా ప్రారంభమవుతుంది. మెగా మాస్ బియాండ్ యూనివర్స్ కీలక షెడ్యూల్ చిత్రీకరణతో జరుగుతోంది.. అని వెల్లడించారు. యూనివర్స్ దాటి మెగా మాస్ కోసం శక్తులు పెరుగుతాయి అంటూ కొత్తగా సూత్రీకరించారు.

అయితే అభిమానులకు ఇప్పుడు ఒక కన్ఫ్యూజన్ నెలకొంది. 'మెగా మాస్ యూనివర్స్' అంటూ కొత్త పదాన్ని వశిష్ఠ లాంటి ప్రతిభావంతుడితో కలయికలో, సాయి మాధవ్ బుర్రా లాంటి రైటర్ నుంచి పుట్టుకొచ్చినట్టు అనిపిస్తోంది. అంటే చిరు ఇక వరుసగా యూనివర్స్ (విశ్వం) తరహా సినిమాల్లో నటిస్తారా? ఒకటికి మించి సినిమాలు ఇదే సిరీస్ లో ఉంటాయా? అంటూ డౌట్లు పుట్టుకొచ్చాయి. బింబిసార వశిష్ఠ ఏదైనా మెగా మాస్ యూనివర్స్ ని క్రియేట్ చేస్తున్నారా? అన్న సందేహం నెలకొంది. ఇది అంజి తరహాలో విజువల్ గ్రాఫిక్స్ ఆధారంగ రూపొందే సినిమా అని ప్రచారం ఉంది. అతీంద్రియ శక్తులను బేస్ చేసుకుని రాసుకున్న కథతో తీస్తున్న సినిమానా? ఒకటి కంటే ఎక్కువ సినిమాలు ఈ ఫ్రాంఛైజీలో ఉంటాయా? అన్న డౌట్లు వ్యక్తం చేస్తున్నారు. అవెంజర్స్ సిరీస్ లా.. బ్రహ్మాస్త్ర ఫ్రాంఛైజీ లా.. మెగా బాస్ ఏదైనా ప్రయత్నం చేస్తున్నారా? అంటే.. అట్నుంచి ఎలాంటి రిప్లయ్ ఉంటుందో వేచి చూడాలి. మెగా 156 తో పాటు, చిరంజీవికి మెగా 157 -మెగా 158 అనే రెండు సినిమాలు చిత్రీకరణకు వెళ్లనున్నాయి. మెగా 157 కి సుష్మిత కొణిదెల దర్శకత్వం వహించనుండగా (అధికారికంగా ప్రకటించాల్సి ఉంది), మెగా 158 చిత్రానికి బోయపాటి శ్రీను దర్శకత్వం వహించనున్నారు.

# నిండుగా దుస్తులు ఎందుకు ధరించలేవు?



తాజాగా జీక్యూ ఇండియా కవర్ షూట్ లో పాల్గొన్న అవ్ నీత్ షేర్ చేసిన మోడ్రన్ లుక్ పైనా ఫ్యాన్స్ ఒక రేంజులో విరుచుకుపడుతున్నారు. అవ్ నీత్ కౌర్ ఇటీవల ట్రెండీగా వినిపిస్తున్న పేరు ఇది. తనదైన అద్భుత నటన.. ఫ్యాషన్ సెన్స్ తో ఈ బ్యూటీ కుర్రకారు గుండెల్లో బలమైన ముద్ర వేసింది. తక్కువ కాలంలో గుర్తింపు తెచ్చుకున్న అందగత్తెల్లో అవ్ నీత్ పేరు చేరింది. అభిమానులు ఎల్లప్పుడూ తన నుంచి సోషల్ మీడియాల్లో కొత్త పోస్టల కోసం ఎదురుచూసేలా చేసింది. అవ్నీత్ కౌర్ మోడ్రన్ ఔట్ ఫిట్ లో చాలా హాట్‌గా కనిపిస్తుంది. ఇప్పుడు అలాంటి ఒక డిజైనర్ లుక్ తో అభిమానుల దృష్టిని ఆకర్షిస్తోంది. కొందరు తన డ్రెస్సింగ్ సెన్స్ ను ప్రశంసిస్తూ ఉన్నా, చాలామంది రకరకాల కారణాలతో ఆమెను ట్రోల్ చేస్తున్నారు.

నటి అవ్ నీత్ కౌర్ నిండుగా బట్టలు ఎందుకు వేసుకోదు? అని చాలా మంది నెటిజనులు ప్రశ్నిస్తున్నారు. అవ్ నీత్ ఎప్పుడూ ఎక్స్‌పోజ్ చేయాలా? ప్రతిసారీ హాట్ అండ్ బోల్డ్‌గా కనిపించడానికి ప్రయత్నించాలా? అంటూ ఎదురు ప్రశ్నించారు. మితిమీరి ఎందుకు ఎక్స్‌పోజ్ చేయాలి? సాంప్రదాయబద్ధంగా చీరను ఎందుకు ధరించరు? అంటూ కూడా ప్రశ్నించారు. అయితే అవ్ నీత్ ఇంతకుముందు దీపావళి సందర్భంగా చీరలో కనిపించింది. కానీ టూమచ్ హాట్ గా అందాలను ఎలివేట్ చేయడంతో దానిపైనా నెటిజనులు తీవ్రంగా విమర్శించారు.

తాజాగా జీక్యూ ఇండియా కవర్ షూట్ లో పాల్గొన్న అవ్ నీత్ షేర్ చేసిన మోడ్రన్ లుక్ పైనా ఫ్యాన్స్ ఒక రేంజులో విరుచుకుపడుతున్నారు. జీక్యూ కవర్ పేజీ కోసం అవ్ నీత్ ఫోజులు భంగిమలు హీట్ పెంచాయి. బ్లాక్ కలర్ డిజైనర్ డ్రెస్ లో అవ్ నీత్ కిల్లర్ లుక్ ని చాలా మంది అభిమానులు ప్రశంసించినా, ఒక సెక్షన్ నెటిజనులు మాత్రం యథావిధిగా హాట్ కామెంట్లు చేస్తున్నారు. టీవీ నుంచి వెండితెరకు: అవనీత్ కౌర్ హిందీ టెలివిజన్ రంగం నుంచి సినీరంగంలో ప్రవేశించింది. కౌర్ మర్దానీలో మీరా పాత్రతో టీకు వెడ్స్ షేరులో టీకు పాత్రలతో పాపులరైంది. , చంద్ర నందినిలో చారుమతి, అలాద్దీన్‌లో యాస్మిన్ - నామ్ తో సునా హెూగా చిత్రాల్లో పాత్రలతో ఆకట్టుకుంది. కౌర్ 2010లో జీ TV డ్యాన్స్ షో డాన్స్ ఇండియా డ్యాన్స్ లిల్ మాస్టర్స్‌తో తన వృత్తిని ప్రారంభించింది. అవ్ నీత్ సెమీ-ఫైనల్‌కు ముందే ఎలిమినేట్ అయింది. ఆ తర్వాత డ్యాన్స్ కే సూపర్‌స్టార్స్‌లో పాల్గొంది. ఈ వేదికలో ఆమె 'డ్యాన్స్ ఛాలెంజర్స్' బృందంలో చేరింది. కౌర్ 2012లో లైఫ్ ఓకే మేరీ మాతో తన నటనా రంగ ప్రవేశం చేసింది. ఇందులో ఆమె జిల్మిల్ పాత్రను పోషించింది. ఆ తర్వాత SAB TV తేధే హై పర్ తేరే మేరే హైన్‌లో నటించింది. 2012లో, కలర్స్ TV సెలబ్రిటీ డ్యాన్స్ రియాలిటీ షో ఝలక్ దిఖ్లా జాలో పాల్గొంది, అక్కడ ఆమె దర్శీల్ సఫారీతో పోటీ పడింది. ఈ షోలో కనిపించిన అతి పిన్న వయస్కురాలు ఆమె. తరువాత, కౌర్ లైఫ్ ఓకే లో సావిత్రి - ఏక్ ప్రేమ్ కహానీలో నటించింది. అందులో రాజకుమారి దమయంతి పాత్ర పోషించింది. ఆగస్ట్ 2013లో కౌర్ జీ TV ఏక్ ముత్తి ఆస్మాన్‌లో పాఖీ పాత్ర పోషించింది. కౌర్ 2014లో ప్రదీప్ సర్కార్ యొక్క మర్దానితో తన సినీ జీవితాన్ని ప్రారంభించింది. అటుపై వరుస చిత్రాల్లో నటిస్తోంది. ఆమె సన్నీ సింగ్ సరసన లవ్ కి అరేంజ్ మ్యారేజ్‌లో కూడా నటించనుంది.

# హూ ఈజ్ మ్యాడమ్ బావట్లీ?



తాజాగా తన కెరీర్ లో మరో క్రేజీ ఆఫర్ గురించి ఊర్వశి ఎంతో ఉబ్బితబ్బిబ్బవుతూ ప్రకటించింది. దీనికోసం అల్ట్రా స్టైలిష్ అవతార్ లో ప్రత్యక్షమై మతులు చెడగొట్టింది. ఊర్వశి రౌతేలా పరిచయం అవసరం లేదు. మెగా బాస్ చిరంజీవితో కలిసి స్టెప్పులేసే అవకాశం దక్కించుకుంది ఈ బ్యూటీ. ప్రస్తుతం దిల్ హై గ్రే - బ్లాక్ రోజ్ లాంటి భారీ చిత్రాల్లో నటిస్తోంది. జోసెఫ్ డి సామి రూపొందించనున్న ప్రాజెక్ట్‌లోను కూడా నటించనుంది. ఈ సినిమాకి టైటిల్ నిర్ణయించాల్సి ఉంది. తాజాగా తన కెరీర్ లో మరో క్రేజీ ఆఫర్ గురించి ఊర్వశి ఎంతో ఉబ్బితబ్బిబ్బవుతూ ప్రకటించింది. దీనికోసం అల్ట్రా స్టైలిష్ అవతార్ లో ప్రత్యక్షమై మతులు చెడగొట్టింది. హూ ఈజ్ దిస్ మ్యాడమ్ బావట్లీ? అంటూ నెటిజనులు ఈ లుక్ చూసి ఆశ్చర్యపోతున్నారు. ప్రతిసారీ అద్భుతమైన డ్రెస్సింగ్ సెన్స్‌తో ప్రేక్షకులను ఆశ్చర్యపరచడంలో విఫలం కాని ఊర్వశి మరోసారి హెడ్ టర్నర్ గా మారింది. సోషల్ మీడియాలో షేర్ చేసిన ఈ ఫోటోలు ఇంటర్నెట్ ని షేక్ చేస్తున్నాయి. ఊర్వశి డ్యాషింగ్ ఫ్యాషన్ సెన్స్ మరోసారి చర్చనీయాంశంగా మారింది. స్లీవ్‌లెస్ లేటెక్స్ ఫాక్స్ లెదర్ బస్టియర్ స్లీవ్‌లెస్ మిడి దుస్తులను ధరించింది. ఈ రూపం బోల్డ్ అండ్ చిక్ వైబ్‌ని క్రియేట్ చేసింది. ఈ పింక్ కలర్ లెదర్ మిడీ దుస్తుల ధర రూ. 8,500. అమనా జ్యువెల్స్‌లోని ఉపకరణాలతో స్టైలిష్ దుస్తులను అలంకరించింది. ఈ డిజైనర్ ఆభరణాలు అధునాతనతను జోడించాయి. ఊర్వశి రూ. 5500 విలువైన మాక్సిమా షోల్డర్ డస్టర్ చెవిపోగులు, పాంగోలిన్ రింగ్ - మాక్సిమా రింగ్ లు ధరించగా ఒక్కొక్క రింగ్ ధర రూ. 2500. తన మణికట్టును రూ. 750 విలువైన స్కాలోప్ రిస్ట్ స్టాక్ 4 హ్యాండ్‌క్రాఫ్ట్ నగలతో అలంకరించుకుంది. దీనికి రూ. 6000 విలువైన ఒక అదనపు రిస్ట్‌ర్యాప్ ని యాడప్ చేసింది.

ఊర్వశి లుక్‌లోని హైలైట్ ఏంటి అంటే? అమనా జ్యువెల్స్ బ్రాండ్‌కు చెందిన కళ్లద్దాలను ఎంపిక చేసుకోవడం. పక్షి ఈక ఆకారపు ఫ్రేమ్‌తో పాటు బీట్స్ అటాచ్‌మెంట్‌తో కూడిన ప్రత్యేకమైన కళ్లజోడును ధరించింది. దీని వెల రూ. 35,000. కళ్లజోడు గ్లామర్‌ను జోడించడమే కాకుండా నవ్యపంథా ఫ్యాషన్‌పై ఊర్వశి ఎంపికలను, ప్రవృత్తిని ఎలివేట్ చేసింది. ఊర్వశి మెడాలియన్ గోల్డ్‌లో ఇన్ఫినిటీ నానో బ్యాగ్‌ని ఎంపిక చేసుకుంది. దీని ధర రూ. 6,000. బ్యాగ్ మినీ హార్ట్-ఆకారపు డిజైన్‌ను కలిగి ఉంది. మొత్తం వస్త్రధారణ ఊర్వశి లుక్ ని ప్రత్యేకంగా మార్చేసింది అనడంలో సందేహం లేదు. ఈ మొత్తం లుక్ కోసం ఏకంగా రూ. 70,000 పైగా ఖర్చు చేసింది. ఊర్వశి రౌతేలా ఈ అలంకరణలో స్పెషల్ గా కనిపిస్తోంది. ధైర్యంగా సాహసోపేతమైన ఫ్యాషన్ ఎంపికల విషయంలో తన గట్ ఫీలింగ్ ని, సామర్థ్యాన్ని ప్రదర్శించింది. పరిపూర్ణమైన మేకప్, యాక్సెసరీల పరంగా శ్రద్ధ, మొత్తం రూపం పరంగా ఫ్యాషన్ ప్రపంచంలో ప్రత్యేకంగా నిలబెట్టాయి. భారీ ప్రాజెక్ట్ లో ఇద్దరు స్టార్ హీరోలతో? ఊర్వశిరౌతేల ప్రస్తుతం ఊటీలో షూటింగ్ లో ఉన్నారు. ఈ సందర్భంగా భారీ సినిమాలో అవకాశం కల్పించిన దర్శకనిర్మాతలకు ధన్యవాదాలు తెలిపింది. ఊర్వశి మాట్లాడుతూ- "నేను ఇక్కడ ఊటీలో ఉన్నందుకు ఎంతో గౌరవంగా భావిస్తున్నాను అని కూడా తెలిపారు. నా తర్వాతి మెగా బడ్జెట్ చిత్రం షూటింగ్‌లో ఒకరు కాదు ఇద్దరు టాప్ స్టార్లతో కలిసి నటిస్తున్నాను. ఇద్దరు అద్భుతమైన సూపర్‌స్టార్లు & అల్ట్రా స్పెషలిస్ట్ దర్శకులతో కలిసి ప్రయాణం ప్రారంభించాను. ఈ అవకాశం కల్పించినందున నా హృదయం కృతజ్ఞతతో నిండి ఉంది . ఈ ప్రాజెక్ట్‌కు ప్రాణం పోసినందుకు నేను సంతోషిస్తున్నాను" అని వ్యాఖ్యానించారు.

# టంగ్ స్లిప్ అయితే తప్పవ్ తిప్పలు!



ఇదే అదునుగా భావించిన గాయని చిన్మయి సైతం సీన్ లోకి గతంతో సీనియర్ నటుడు రాధారవి చేసిన వ్యాఖ్యల్ని మరోసారి సోషల్ మీడియాలో షేర్ చేసి అప్పుడేమయ్యారు? నోరు జారితే ఎలాంటి పరిస్థితులు ఎదురవుతాయా? అనడానికి కోలీవుడ్ నటుడు మన్సూర్ అలీఖాన్ ఉదాహ రణగా నిలిచాడు. త్రిషపై ఆయన చేసిన అనుచిత వ్యాఖ్యలు ఇటీవల ఎంత దుమారం రేపాయో తేలిసిందే. ఇప్పుడీ వివాదం ఏకంగా కోర్టులో పంచాయితీకి దారి తీసింది. పరుష పదజాలం అన్నది ఎంత ప్రమాదకరమైందో? ప్రత్యర్థి సీరియస్ గా తీసుకుంటే తెలుస్తుంది. ఈ విషయంలో త్రిష సహా ఆమె మద్దతు వర్గమంతా ఏకమవ్వడంతో మన్సూర్ చుట్టూ ఉచ్చు బిగిసింది.

ఇదే అదునుగా భావించిన గాయని చిన్మయి సైతం సీన్ లోకి గతంతో సీనియర్ నటుడు రాధారవి చేసిన వ్యాఖ్యల్ని మరోసారి సోషల్ మీడియాలో షేర్ చేసి అప్పుడేమయ్యారు? ఈ మద్దతు దారులంతా అని తనదైన శైలిలో సెటైర్ వేసారు. నిజమే రాధారవి మైక్ ముందే బాలీవుడ్ నటి ఐశ్వర్యారాయ్ ని రేప్ చేసేవాడినని అనుచిత వ్యాఖ్యలు చేసారు. ఆ వీడియో పాతదే అయినా నెటి జనులకు ఆ సన్నివేశం కొత్తగా అనిపిస్తుంది. దీంతో రాధారవిపై నా నెటి జనులు దుమ్మెత్తిపోసారు. వీళ్లిద్దరే ఇలా నోరు జారలేదు.

గ్రీన్ సిగ్నల్

కొన్నాళ్ల క్రితం తెలుగులో ఓ ఫేమస్ హీరో కూడా ఇలాగే మహిళల గురించి అసభ్యంగా మాట్లాడి విమర్శల పాలయ్యాడు. ఆయన ఏకంగా పబ్లిక్ మీటింగ్ లోనే..ప్రజా ప్రతినిధిగా ఉంటూనే ఆ వ్యాఖ్యలు చేసారు. ప్రతిగా అసెంబ్లీ లో సంజాయిషీ ఇచ్చుకోవాల్సి వచ్చింది. ఇదే నటుడు అంతకు ముందు కొన్ని వేదిక లపైనా మహిళల్ని కించపరిచేలా మాట్లాడిన సందర్భాలున్నాయి. ఆ సమయంలో కొంత మంది మహిళలు అభ్యంతరం వ్యక్తం చేసినా..వ్యవహారం కామ్ అప్ అయింది. మన్సూర్ అలీఖాన్ వివాదం నేపథ్యంలో ఆవ్యాఖ్యల్ని వ్యతిరేక వర్గం తవ్వి తీస్తుంది. అలాగే మరో సీనియర్ నటుడు కూడా కెమెరా ముందు హీరోయిన్లతో సరదాగా మూవ్ అవుతోన్న సన్నివేశాలు కూడా నెగిటివ్ గా వెళ్తున్నాయి. సోదర బావంతోనే సహ నటులతో అలా చనువుగా ఉన్నా! కళ్లన్నీ ఒకేలా చూడటానికి అవకాశం లేదు. సెలబ్రిటీ కల్చర్ లో సహజమే అనుకున్న సోసైటీలో అవి ప్రతిష్టను దిగజార్చేలా నే ఉంటాయన్నది గమనించాల్సి అంశం.


PRINTER, PUBLISHER, EDITOR AND OWNER, BINGI SATHAIAH YAADHARTHAVAADHI TELUGU DAILY, Printed at MEGHA Printers, H.No.11-52, Indira Nagar, Siddipet - 502 103. E-mail: yadaardhavadhieditor@gmail.com
TEL TEL / 2023/ 85376 # 11-52, INDRA NAGAR, PRASHANTH NAGAR, SIDDIPET - 502 103. PUBLISHED FROM: HO # 1-3-183/40/46/29, GANDHI NAGAR, HYDERABAD - 500 080.